RNI NO: TELTEL2023/46567

# అక్షర వేదం

తెలుగు దినపత్రిక

ప్రతి అక్షరం ప్రజల పక్షం   AKSHARA VEDAM TELUGU DAILY

సంచిక : 313 | సంపుటి : 02 | బుధవారం 1-10-2025 | పేజీలు -8 | వెల: రూ. 05.00

**విలేకరులు కావలెను**

తెలంగాణ ప్రాంతం అన్ని జిల్లాల నుండి స్టాప్ రిపోర్టర్లు, జిల్లా ఇన్చార్జులు, మండల రిపోర్టర్లు అర్జెంటుగా కావలెను అనుభవం ఉన్నా లేకున్నా తీసుకోబడును

ఎడిటర్ -పందిళ్ల రవీందర్ (9030653934)

తెలంగాణ స్టేట్ బ్యూరో పొన్నం ప్రసాద్ గౌడ్

9666992524



## ట్రంప్ మరో టారిఫ్ బాంబ్..

- కిచెన్ క్యాబినెట్‌లు, అప్‌హోల్‌స్టర్డ్ ఫర్నిచర్‌పై 25 శాతం
- కలప, ఫర్నీచర్‌పై 10శాతం సుంకాల విధింపు

**వాషింగ్టన్,**

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరో బాంబ్ పేల్చారు. ఇటీవల చెప్పినట్టుగానే.. కలప, ఫర్నిచర్‌పై సుంకాల మోత మోగించారు. కలపపై 10 శాతం.. కిచెన్ క్యాబినెట్‌లు, అప్‌హోల్‌స్టర్డ్ ఫర్నిచర్‌పై 25 శాతం సుంకాలను విధించారు. ఈ సుంకాలు అక్టోబర్ 14 నుంచి అమల్లోకి రానున్నాయి. అమెరికా జాతీయ భద్రత, దేశీయ తయారీని పెంచడంలో భాగంగా ట్రంప్ టారిఫ్‌లను వరుసగా పెంచుతున్నారు. కిచెన్ క్యాబినెట్, బాత్‌రూమ్ పరికరాలు, అప్‌హోల్‌స్టర్డ్ ఫర్నిచర్, భారీ ట్రక్కులపై భారీ

-మిగతా 2 లో



## పాకిస్థాన్‌లో భారీ పేలుడు..

- ఎనిమిది మంది మృతి..
- 20 మంది వరకు గాయం
- షాకింగ్ వీడియో

**న్యూఢిల్లీ**


పాకిస్థాన్ లో భారీ పేలుడు సంభవించింది. బలూచిస్థాన్ ప్రావిన్స్‌లోని క్వెట్టా లో జరిగిన ఈ పేలుడులో పలువురు ప్రాణాలు కోల్పోయారు. అనేక మంది గాయపడ్డారు.క్వెట్టాలోని జర్ఘున్ రోడ్ లోని గల పాక్ ఫ్రంటియర్ కోర్ ప్రధాన కార్యాలయం సమీపంలో మంగళవారం ఒక్కసారిగా పేలుడు సంభవించింది. ఈ పేలుడు ధాటికి సమీపంలోని భవనాలు, ఇళ్లు దెబ్బతిన్నాయి. ఈ ఘటనలో ఇప్పటి వరకూ 8 మంది ప్రాణాలు కోల్పోయారు. 20 మంది వరకూ గాయపడ్డారు. పేలుడు తర్వాత ఆ ప్రాంతంలో కాల్పులు శబ్దం కూడా వినిపించినట్లు స్థానికులు తెలిపారు.

-మిగతా 2 లో

## రూ. 50 వేలు దాటితే నగదు సీజ్!

- అత్యవసరమైతే ఆధారులు చూపాలి
- తక్కువ మొత్తం అయితే రెవిన్యూ ఆఫీసర్ల వద్ద జమా
- ఎక్కువ డబ్బు అయితే ఐటీ,జీఎస్టి శాఖ ద్వారా కోర్టుకు
- అమల్లోకి వచ్చిన ఎన్నికల కోడ్

### మొదలైన ఎన్నికల తనిఖీలు



**హైదరాబాద్**

రాష్ట్రంలో పంచాయతీ, జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల షెడ్యూల్ అమలులోకి రావడంతో పాటు ఎన్నికల కోడ్ కూడా అమలైంది. ఈ నేపథ్యంలో, ఎన్నికల అధికారులు నగదు రవాణాపై కఠిన నిబంధనలు విధించారు. దీనిలో భాగంగా, రూ. 50 వేలకు మించి నగదు తీసుకెళ్లేందుకు సరైన ఆధార పత్రాలు తప్పనిసరి అని అధికారులు స్పష్టం చేశారు.

**నగదు రవాణా నిబంధనలు**

ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చినందున, ప్రయాణంలో రూ. 50 వేల వరకు మాత్రమే వెంట ఉంచుకోవడానికి అనుమతి ఉంటుంది. అంతకన్నా ఎక్కువ మొత్తం ఉండి, దానికి సంబంధించిన సరైన పత్రాలు లేకపోతే పోలీసులు ఆ నగదును సీజ్ చేస్తారు.

**తక్కువ మొత్తం (రూ. 50 వేలపైన):** తనిఖీల్లో పట్టుబడిన తక్కువ మొత్తంలో ఉన్న నగదును రెవిన్యూ అధికారుల వద్ద

-మిగతా 2 లో



## సీఎం రేవంత్‌ను కలిసిన క్రికెటర్ తిలక్ వర్మ

- శాలువా కప్పి అభినందించిన రేవంత్ రెడ్డి
- ఒత్తిడిని జయించి బ్యాటింగ్ చేశామని వెల్లడి

**హైదరాబాద్,**

ఆసియా కప్-2025 ఫైనల్ మ్యాచ్ లో పాక్‌పై భారత్ ఘన విజయం సాధించిన విషయం తెలిసిందే. ఈ విజయంలో కీలకపాత్ర పోషించిన తిలక్ వర్మ తాజాగా సీఎం రేవంత్‌రెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా తిలక్ వర్మను రేవంత్ సత్కరించి అభినందించారు. తిలక్ సీఎంకి తన బ్యాట్‌ను బహూకరించాడు. ఈ కార్యక్రమంలో మంత్రి వాకిటి శ్రీహరి, శాట్స్ ఛైర్మన్ శివసేనా రెడ్డి, శాట్స్ ఎండీ సోనిబాల దేవి, సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీనివాసరాజు, ఖైరతాబాద్ డీసీసీ అధ్యక్షుడు రోహిన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా..

-మిగతా 2 లో



## పశ్చిమాసియాలో దీర్ఘకాలిక శాంతికి మార్గం..

- గాజాపై ట్రంప్ ఫార్ములాను స్వాగతించిన భారత్

**న్యూఢిల్లీ**

ఇజ్రాయెల్- హమాస్‌ల మధ్య సుదీర్ఘకాలంగా కొనసాగుతున్న యుద్ధాన్ని ముగించేందుకు కీలక ముందడుగు పడిన విషయం తెలిసిందే. గాజాలో యుద్ధం ముగింపుకు ట్రంప్ సూచించిన 20 సూత్రాల శాంతి ఫార్ములాకు ఇజ్రాయెల్ అంగీకరించింది. ట్రంప్ ప్లాన్‌ను పలు దేశాలు స్వాగతిస్తున్నాయి. తాజాగా గాజాపై ట్రంప్ ప్రణాళికను భారత్ కూడా స్వాగతించింది.గాజాలో యుద్ధం ముగించేందుకు ట్రంప్ చేసిన ప్రణాళికను స్వాగతిస్తున్నట్లు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తెలిపారు. ట్రంప్ ప్రణాళిక పశ్చిమాసియాలో దీర్ఘకాలిక శాంతికి మార్గమని పేర్కొన్నారు. యుద్ధం ముగించి శాంతిని నెలకొల్పే ఈ ప్రయత్నానికి అందరూ మద్దతు ఇస్తారని ఆశిస్తున్నట్లు తెలిపారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. ప్రస్తుతం ఆ పోస్టు వైరల్ అవుతోంది.ఇజ్రాయెల్- హమాస్‌ల మధ్య సుదీర్ఘకాలంగా కొనసాగుతున్న యుద్ధాన్ని ముగించేందుకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీవ్రంగా ప్రయత్నిస్తున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో గాజాలో యుద్ధం

-మిగతా 2 లో

## బీహార్‌లో 7.42 కోట్ల ఓటర్లు..

- సిర్ ప్రక్రియ విజయవంతమైందన్న ఈసీ



**పాట్నా**

బీహార్ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో.. ఆ రాష్ట్ర ఓటర్లకు చెందిన తుది జాబితాను మంగళవారం రిలీజ్ చేశారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ నేపథ్యంలో వెల్లువెత్తిన అభ్యర్థనలకు స్పందించిన ఎన్నికల సంఘం, అన్ని అంశాలను పరిశీలించిన తర్వాత మంగళవారం రాష్ట్ర ఓటర్లకు చెందిన తుది జాబితాను ప్రకటించింది. అసెంబ్లీ ఎన్నికలకు చెందిన తేదీలను వెల్లడించే సమయం ఆసన్నమవుతున్న నేపథ్యంలో.. బీహార్‌కు చెందిన చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ ఓటర్ల జాబితా గురించి ఫేస్‌బుక్ అకౌంట్‌లో ప్రకటన చేశారు. voters.eci.gov.in వెబ్‌సైట్‌లోకి వెళ్లి ప్రజలు తమ పేర్లను పరిశీలించుకోవచ్చు అని సోషల్ మీడియా పోస్టులో ఎన్నికల సంఘం అధికారి పేర్కొన్నారు.బీహార్ ఓటర్ల జాబితా

-మిగతా 2 లో

## రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా చేసింది మరిచారా

- మీరు చేసిన అప్పులకు వడ్డీలు కడుతున్నాం
- బీఆర్ఎస్ బాకీ కార్డులపై మండిపడ్డ పీసీసీ చీఫ్



**హైదరాబాద్,**

బిఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు చేసిన బాకీలకు తమ ప్రభుత్వం ఇప్పుడు వడ్డీలు చెల్లిస్తున్నదని ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు బి. మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. కాంగ్రెస్ బాకీ కార్డు అంటూ బిఆర్ఎస్ చేస్తున్న ప్రచారాన్ని చూసి ప్రజలు నవ్వుకుంటున్నారని ఆయన మంగళవారం మీడియా సమావేశంలో

-మిగతా 2 లో



## కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన సజ్జనార్

- ఆర్థిక నేరాలపై ప్రత్యేక దృష్టి
- డ్రగ్స్ కట్టడికి ప్రత్యేక కృషి
- నగరంలో ట్రాఫిక్ కష్టాలపైనా ఫోకస్
- నగర పోలీస్ కమిషనర్ సజ్జనార్

**హైదరాబాద్,**

నగరంలో శాంతిభద్రతల పరిరక్షణతో పాటు ప్రజల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తామని హైదరాబాద్ పోలీస్ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన సజ్జనార్ చెప్పారు. ప్రజల భాగస్వామ్యంతోనే పోలీసింగ్ సాధ్యమని, ప్రతి పౌరుడు పోలీసుగా భావించి నేరాల గురించి సమాచారం ఇవ్వాలని ఆయన కోరారు. సజ్జనార్ పీపుల్ వెల్ఫేర్ పోలీసింగ్ అనే కొత్త కాన్సెప్ట్‌ను పరిచయం చేశారు.

-మిగతా 2 లో

## హామీలన్నీ గాలికి ఎగిరిపోయాయి

### ఎంత బాకీ ఉన్నారో నిలదీయాలి

- స్థానిక ఎన్నికల్లో నిలదీసి అడుగుతాం
- సర్కార్‌పై మండిపడ్డ సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు



**సిద్ధిపేట,**

తెలంగాణ కాంగ్రెస్ సీఎం రేవంత్ రెడ్డి గ్యారంటీలకు టాటా చెప్పిండు.. లంకె బిందెలకు వేటపట్టిండు అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు సెటైర్లు వేశారు. అబద్ధపు హామీలతో నమ్మించి గొంతు కోసింది కాంగ్రెస్ ప్రభుత్వం అని హరీశ్‌రావు ధ్వజమెత్తారు. సిద్దిపేట క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్ బాకీ కార్డు విడుదల కార్యక్రమంలో హరీష్ రావు పాల్గొని ప్రసంగించారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఏం బాకీ పడింది? ఒక్కొక్క మహిళకు ఎంత బాకీ పడింది? ఒక్కొక్క రైతుకు ఎంత బాకీ పడింది? ఒక్కొక్క ఇంటికి ఎంత బాకీ పడ్డదో తెలిసేలా బాకీ కార్డు విడుదల చేస్తున్నాం అన్నారు. వివిధ ప్రాంతాల్లో పనిచేస్తున్న వారు పండుగకు ఊర్లకు వస్తారు. సిద్దిపేట

-మిగతా 2 లో

## అక్టోబర్ 2న మద్యం, మాంసం దుకాణాల బంద్

- దసరా అయినా రూల్స్ తప్పవన్న జీహెచ్ఎంసీ కమిషనర్




**హైదరాబాద్**

మద్యం, మాంసం ప్రియులకు జీహెచ్ఎంసీ షాకింగ్ న్యూస్ తెలిపింది. అక్టోబర్ 2వ తేదీన మాంసం దుకాణాలు బంద్ చేస్తున్నట్లు జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్ ప్రకటించారు. మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా మాంసం దుకాణాలు, స్లాటర్ హౌస్‌లను జీహెచ్ఎంసీ పరిధిలో మూసివేయాలని కమిషనర్ ఆర్వీ కర్ణన్ ఆదేశించారు. ఈ మేరకు కమిషనర్ ఓ ప్రకటన విడుదల చేశారు. అయితే ఆ రోజు దసరా కావడంతో తప్పకుండా మాంసం దుకాణాలు తెలుస్తారని అంతా భావించారు. మహాత్మా గాంధీ జయంతికి మాంసం దుకాణాలు బంద్ చేయాలని జీహెచ్ఎంసీ యాక్ట్ ప్రకారం స్టాండింగ్ కమిటీలో ఆమోదించారని

-మిగతా 2 లో

## వైభవంగా శ్రీవారి బ్రహ్మోత్సవాలు

- సూర్యప్రభ,చంద్రప్రభ వాహనాలపై స్వామివారు
- డ్రైఫ్రూట్స్‌తో స్నపన తిరుమంజనం



**తిరుమల**

తిరుమల శ్రీవారి నవరాత్రి బ్రహ్మోత్సవాలు తుదిదశకు చేరుకున్నాయి. ఉదయం సూర్యప్రభ వాహనంపై దర్శనమిచ్చిన శ్రీమలయప్పస్వామి రాత్రి చందప్రభ వాహనంపై నవనీత కృష్ణుడి అలంకారంలో భక్తులను కటాక్షించారు. చంద్రుడు శివునికి శిరోభూషణమైతే ఇక్కడ శ్రీహరికి వాహనంగా ఉండటం విశేషం. చందప్రభ వాహనంపై స్వామిని చూడగానే భక్తుల మనసు ఉప్పొంగుతుంది. వాహన సేవకు

-మిగతా 2 లో

# ట్రంప్ మరో టారిఫ్ బాంబ్..

(మొదటి తరువాయి)

సుంకాలు విధిస్తానంటూ ఇటీవల డొనాల్డ్ ట్రంప్ ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో తాజాగా కలప, కిచెన్ క్యాబినెట్‌లు, అప్‌హోల్‌స్టర్డ్ ఫర్నిచర్‌పై సుంకాలు విధించారు. అమెరికాలో ఫర్నిచర్ తయారు చేయకపోతే.. భారీ స్థాయిలో సుంకాలను విధిస్తామని హెచ్చరించారు. చైనాతో సహా ఇతర దేశాల దిగుమతుల కారణంగా.. ఫర్నిచర్ వ్యాపారానికి కేంద్ర స్థానంగా ఉండే నార్త్ కరోలినా దాని ప్రభావాన్ని కోల్పోయిందని ట్రంప్ పేర్కొన్నారు. ఇటీవలి నెలల్లో అమెరికాతో వాణిజ్య ఒప్పందాలను కుదుర్చుకున్న కొన్ని దేశాలు తాజా సుంకాల నుంచి బయటపడనున్నాయి. జాతీయ భద్రతా ముప్పును ఎదుర్కోవడానికి సుంకాలు విధించడానికి అనుమతించే సెక్షన్ 232 ప్రకారం.. సుంకాలను డొనాల్డ్ ట్రంప్ వర్తింపజేస్తున్నారు. ఉక్కు, అల్యూమినియం, ఆటోమొబైల్స్, రాగి సహా ఇతర దిగుమతులపై రంగాల వారీ సుంకాలను వర్తింపజేయడానికి అనేక సారూప్య దర్యాప్తులను ప్రారంభించింది. సిమాలపై కూడా ట్రంప్ భారీగా సుంకాలు ప్రకటించారు. అమెరికా వెలుపల నిర్మించే సినిమాలపై ఏకంగా 100 శాతం అదనపు టారిఫ్‌లు విధిస్తానని ఆయన ప్రకటించారు.

# పాకిస్థాన్‌లో భారీ పేలుడు..

(మొదటి తరువాయి)

ప్రమాద సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనాస్థలికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. మృతదేహాలను స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనలో ప్రాణనష్టం అధికంగా ఉండొచ్చని అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ నేపథ్యంలో నగరంలోని ఆస్పత్రుల్లో అత్యవసర పరిస్థితి ప్రకటించారు. అయితే, ఈ పేలుడుకు గల కారణాలు ఇంకా తెలియరాలేదు. దీనిపై అధికారులు దర్యాప్తు చేస్తున్నారు. పేలుడు దృశ్యాలు అక్కడే ఉన్న సీసీటీవీ ఫుటేజ్‌లో రికార్డయ్యాయి. ప్రస్తుతం అవి వైరల్ అవుతున్నాయి.

# పశ్చిమాసియాలో దీర్ఘకాలిక శాంతికి మార్గం..

ముగింపుకు ట్రంప్ 20 సూత్రాల శాంతి ఫార్ములాను సూచించారు. ట్రంప్ ప్లాన్‌కు ఇజ్రాయెల్ అంగీకారం తెలిపింది. సోమవారం వాషింగ్టన్‌లోని శ్వేతసౌధంలో అధ్యక్షుడు ట్రంప్‌తో ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు భేటీ అయ్యారు. ఈ భేటీ అనంతరం ఏర్పాటు చేసిన సంయుక్త మీడియా సమావేశంలో ఈ విషయాన్ని ప్రకటించారు. గాజాలో యుద్ధాన్ని ముగించడమే కాకుండా.. పశ్చిమాసియాలో శాంతిని నెలకొల్పేందుకు ఏర్పాట్లు జరగాలని కోరుకుంటున్నట్లు నెతన్యాహు ఈ సందర్భంగా తెలిపారు.

# బీహార్‌లో 7.42 కోట్ల ఓటర్లు..

(మొదటి తరువాయి)

సవరణ పేరుతో ఎన్నికల సంఘం భారీగా ఓట్లను తొలగించినట్లు విపక్షాలు విమర్శించి విషయం తెలిసిందే. సుమారు 65 లక్షల మంది ఓటర్లను తొలగించినట్లు సిర్ ప్రక్రియ ప్రారంభంలో ఈసీ పేర్కొన్నది. సిర్ విధానాన్ని విపక్షాలు వ్యతిరేకించాయి. కానీ ఎన్నికల సంఘం మాత్రం ఓటర్లకు చెందిన కొత్త లిస్టును రిలీజ్ చేసింది. బీహార్‌లో మొత్తం 7.42 కోట్ల మంది ఓటర్లు ఉన్నట్లు తేల్చారు. బీహార్‌లో సిర్ ప్రక్రియ విజయవంతమైనట్లు ఈసీ అధికారులు ప్రకటించారు. తుది జాబితాకు చెందిన సమాచారం డిజిటల్ రూపంలో కూడా రాజకీయ పార్టీల వద్ద అందుబాటులో ఉంటుందని ఈసీ చెప్పింది.రాజ్యాంగంలోని 326 ఆర్టికల్ ప్రకారం బీహార్‌లో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియ చేపట్టినట్లు ఈసీ తన ప్రకటనలో పేర్కొన్నది. పాట్నా నుంచి కొత్తగా 1.63 లక్షల ఓటర్లు జత కలిసినట్లు తెలుస్తోంది.

## రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా చేసింది మరిచారా

(మొదటి తరువాయి)

అన్నారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హమీలు నెరవేరిస్తే బాకీ కార్డు అంటారా? అని ఆయన ప్రశ్నించారు. ఇచ్చిన మాట నిలబెట్టుకోవడం కాంగ్రెస్‌కే సాధ్యమని బిసి రిజర్వేషన్లతో మరోసారి స్పష్టమైందన్నారు. బిసి రిజర్వేషన్లు అమలు చేయడం తమ చిత్తశుద్ధికి నిదర్శనమని ఆయన తెలిపారు. బిఆర్ఎస్-బిజెపి కలిసి సంసారం చేస్తున్నాయని ఆయన విమర్శించారు. ఆ రెండు పార్టీలు ఒక్కటై ప్రభుత్వాన్ని విమర్శిస్తున్నాయని అన్నారు. బాకీల గురించి మాట్లాడితే మొదటి ముద్దాయి బిఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావు అవుతారని ఆయన తెలిపారు. కాంగ్రెస్ బాకీ కార్డు అంటూ బిఆర్ఎస్ ప్రచారం చేయడం దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందన్నారు. మిగులు రాష్ట్రంగా ఉన్న తెలంగాణను అప్పుల కుప్పల రాష్ట్రంగా మార్చిన మీకు బకాయి అనే పదం కూడా పలికే అర్హత లేదన్నారు.

## కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన సజ్జనార్

(మొదటి తరువాయి)

ఇందులో లా అండ్ ఆర్డర్ నిర్వహణతో పాటు ప్రజల సంక్షేమంపై కూడా దృష్టి పెడతామని ఆయన వివరించారు. దీనిలో భాగంగా సైబర్ నేరాలు, ఆర్థిక మోసాలు, అలాగే నకిలీ వస్తువులు, కల్తీ ఆహారం వంటి వాటిపై కూడా దృష్టి సారించి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడతామని తెలిపారు. అలాగే కొన్ని కీలక అంశాలపై ప్రత్యేకంగా దృష్టి పెడతామని సజ్జనార్ స్పష్టం చేశారు. ఇందులో డ్రగ్స్ సమస్యకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని, ప్రభుత్వం కూడా దీనిపై దృష్టి పెట్టిందని చెప్పారు. డ్రగ్స్‌కు బానిసలైన యువత, కుటుంబాలు నష్టపోకుండా డ్రగ్స్ దందాపై ఉక్కుపాదం మోపుతామని హెచ్చరించారు. అలాగే సైబర్ నేరాలు, డిజిటల్ అరెస్ట్, స్టాక్ అడ్వైజర్ మోసాలు పెరిగాయని, ముఖ్యంగా పెన్షనర్లు, వృద్ధులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కష్టపడితేనే డబ్బు వస్తుందని, సులభంగా డబ్బు సంపాదించే పద్ధతులను నమ్మవద్దని కోరారు. మరోవైపు సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్లు, సెలబ్రిటీలు బెట్టింగ్ యాప్‌లను, ఇతర ఆన్‌లైన్ మోసపూరిత యాప్‌లను ప్రచారం చేయవద్దని ఆయన విజ్ఞప్తి చేశారు. గతంలో ఆన్‌లైన్ బెట్టింగ్ వల్ల ఎంతోమంది కుటుంబాలు నష్టపోయాయని గుర్తు చేశారు. ఇక నగరంలోని ట్రాఫిక్ సమస్యను పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటామని, రోడ్డుపై ప్రజల సమయం తగ్గించేందుకు కృషి చేస్తామని చెప్పారు. డ్రంకెన్ డ్రైవింగ్‌పై కఠినంగా వ్యవహరిస్తామని, తాగిన మత్తులో డ్రైవింగ్ చేయడం ఒక రకంగా 'రోడ్ టెర్రరిజం' వంటిదని అభివర్ణించారు. అలాగే ముఖ్యంగా మహిళల భద్రతకు అధిక ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. ఇక నగరంలో నేరాలను తగ్గించడంలో, నేరస్తులను పట్టుకోవడంలో సీసీ కెమెరాలు ఎంతగానో ఉపయోగపడతాయని, వాటి ప్రాముఖ్యత చాలా ఎక్కువగా ఉందని అన్నారు

# రూ. 50 వేలు దాటితే నగదు సీజ్!


(మొదటి తరువాయి)

జమ చేస్తారు.

**ఎక్కువ మొత్తం:** పెద్ద మొత్తంలో నగదు పట్టుబడితే, ఎన్నికల అధికారులు, ఆదాయ పన్ను (ఐటి), జీఎస్టీ అధికారులకు సమాచారం అందిస్తారు. ఆ తర్వాత ఆ డబ్బును కోర్టులో జమ చేస్తారు.

**అత్యవసరాలకు మినహాయింపు**

అత్యవసర వైద్యం, కళాశాల ఫీజులు, వ్యాపారం, పెళ్లిళ్లు వంటి ముఖ్యమైన అవసరాల కోసం పెద్ద మొత్తంలో నగదును తీసుకెళ్లేవారు తప్పనిసరిగా అందుకు సంబంధించిన సరైన ఆధారాలు తమ వెంట ఉంచుకోవాలని అధికారులు సూచించారు. తనిఖీల సమయంలో ఈ ఆధారాలను అధికారులకు చూపించాలి.



**ఆధారాలు చూపకుంటే...**

ఒకవేళ తనిఖీల సమయంలో సరైన పత్రాలు చూపించలేకపోయినా, తరువాత ఆ పత్రాలను అధికారులకు సమర్పిస్తే, జప్తు చేసిన డబ్బులు తిరిగి ఇస్తారు అని అధికారులు వెల్లడించారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ప్రజలు రవాణాపై ఉన్న ఈ నిబంధనలను పాటించాలని అధికారులు సూచిస్తున్నారు. ఇప్పటికే మంగళవారం రోజున అధికారులు బస్సులను తనిఖీ చేయడం ప్రారంభించారు.

# సీఎం రేవంత్‌ను కలిసిన క్రికెటర్ తిలక్ వర్మ

(మొదటి తరువాయి)



తిలక్ వర్మ ఈరోజు లింగంపల్లిలోని లేగల గ్రౌండ్‌కు వెళ్లారు. అక్కడ శిక్షణ పొందుతున్న ఆటగాళ్లతో సరదాగా ముచ్చటించారు. అనంతరం తిలక్ వర్మ మీడియాతో మాట్లాడుతూ.. జట్టు సభ్యులం అందరం కలిసి టీమిండియా గెలుపు కోసం కృషి చేశాం అని ఆసియా కప్ 2025 ఫైనల్ హీరో, తెలుగు ఆటగాడు తిలక్ వర్మ తెలిపాడు. ఫైనల్ మ్యాచ్‌లో పాకిస్థాన్‌పై మన దేశాన్ని గెలిపించాలనే లక్ష్యంతోనే ఆడానని చెప్పాడు. ఆసియా కప్ ఫైనల్‌లో చాలా ఒత్తిడిలోనే తాను బ్యాటింగ్ చేశానన్నాడు. ఆసియా కప్ టోర్నీలో అందరం సమష్టిగా కష్టపడ్డాం అని తిలక్ వర్మ పేర్కొన్నాడు.౹ ÷నైల్‌లో చివరి నిమిషం వరకు నరాలు తెగే ఉత్కంఠ కొనసాగిన విషయం తెలిసిందే. ఓటమి తీరాలకు వెళ్తున్న మ్యాచ్‌కు ఒంటరి పోరాటంతో తిలక్ గెలుపు బాటలు వేశాడు. ఆసియా కప్ 2025 లో తిలక్ వర్మ వీరోచిత పోరాటంతో తెలుగోడి సత్తా ప్రపంచానికి చాటి చెప్పాడు. 53 బంతుల్లో 3 ఫోర్లు, 4 సిక్సులతో 69 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచాడు. హైఓల్టేజ్ మ్యాచ్‌లో చెలరేగిన తిలక్ పేరు దేశవ్యాప్తంగా మార్మోగుతోంది. మనోడిపై అందరూ ప్రశంసలు కురిపిస్తున్నారు. తిలక్ సోమవారం యూఏఈ నుంచి హైదరాబాద్ చేరుకున్నాడు. శంషాబాద్ ఎయిర్ పోర్టులో అతడికి ప్రభుత్వ అధికారులు, ఫాన్స్ ఘన స్వాగతం పలికారు. 'చాలా సంతోషంగా ఉంది. ఆసియా కప్౹ ÷నైల్‌లోని ఇన్నింగ్స్ ఎప్పటికీ గుర్తుంటుంది.అందరం సమష్టిగా కష్టపడ్డాం. నేను చాలా ఒత్తిడిలోనే బ్యాటింగ్ చేశా. దేశాన్ని గెలిపించాలన్న లక్ష్యంతో ఆడా. పాకిస్థాన్ ప్లేయర్స్ చాలా ఒత్తిడికి గురిచేశారు, అయినా పట్టించుకోలేదు. మ్యాచ్ గెలిచి వారికి ధీటుగా బదులివ్వాలని అనుకున్నా. టోర్నీలో ప్రతి మ్యాచ్‌లో వ్యూహాలు మార్చుకుంటూ ముందుకువెళ్లాం. నా విజయంలో తల్లిదండ్రులు, కోచ్ దే కీలక పాత్ర. నా క్రికెట్ కెరీర్ కోసం చిన్నప్పటినుంచి ఎంతో కృషి చేశారు' అని చెప్పాడు.

# హామీలన్నీ గాలికి ఎగిరిపోయాయి

(మొదటి తరువాయి)

నియోజకవర్గంలో ప్రతి ఇంటికి బాకీ కార్డు పంపిణీ చేయాలి. గ్రామ నాయకులు, గ్రామ శాఖ అధ్యక్షులు, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, సీనియర్ నాయకులు అందరు కలిసి ప్రతి ఇంటికి పోయి ఈ బాకీ కార్డుని అందజేసి కాంగ్రెస్ పార్టీ ఆ ఇంటికి ఎంత బాకీ పడిందో వివరించాలన్నారు. కాంగ్రెస్ మోసాలను, కాంగ్రెస్ పాలనను ఎండగట్టాలి. ప్రతి ఇంట్లో ఈ చర్చ జరగాలి అని హరీశ్‌రావు పేర్కొన్నారు. కుర్చీలో కూర్చుంటే కేసీఆర్ చేసింది కరెక్ట్ అని రేవంత్ రెడ్డికి అర్థమైంది..ల్గ÷తుబంధు ఇప్పుడైతే రూ. 10000 మేము వస్తే రూ. 15000 ఇస్తామన్నారు. పోయిన వానకాలం రైతు బంధు మొత్తానికే ఎగ్గొట్టిండు. పోయిన యాసంగిలో మూడెకరాల వారికి ఇచ్చిండు మిగతా వాళ్లందరికీ ఎగ్గొట్టిండు. ఇప్పుడు పంచాయతీ ఎన్నికలు ఉన్నాయని రూ. 12,000 ఇచ్చిండు. మిగతా మూడు వేలు ఎగ్గొట్టిండు. ప్రతి రైతుకు కాంగ్రెస్ పార్టీ రూ. 75 వేల రైతుబంధు బాకీ పడింది. రైతుబంధు రైతుకి ఇస్తాం. కౌలు రైతుకి ఇస్తామన్నారు. ఒక రూపాయి అయినా కౌలు రైతుకు ఇచ్చారా? కరోనా వచ్చినా కేసీఆర్ ఎమ్మెల్యేలు, మంత్రుల జీతాలు బంద్ పెట్టిండు గాని రైతులకు రైతుబంధు ఆపలేదన్నారు. 97 శాతం మంది రైతులు 10 ఎకరాలలోపే ఉన్నారు. 200 ఉన్న పెన్షన్‌ని కేసీఆర్ 2000 చేసిండు. పదొంతులు పెన్షన్ పెంచిండు కేసీఆర్. కాంగ్రెస్ 4000 పెన్షన్ ఇస్తా అన్నది ఈరోజు వరకు లేదు. అత్తకు, కోడలు ఇద్దరికీ ఇస్తామన్నారు. రేవంత్ రెడ్డివి అన్నీ గజినీకాంత్ మాటలు.. ఇంటికొక మహిళకు రేవంత్ రెడ్డి రూ. 44 వేల బాకీ పడిండు. రూ. 44000 ఇచ్చినంకనే కాంగ్రెస్ వాళ్ళు ఎవరైనా ఓటు అడగాలన్నారు. 100 రోజుల్లో ఇస్తామని చెప్పి 700 రోజులైనా ఇప్పటివరకు ఒక్క హామీ నెరవేర్చలేదు. మొదటి క్యాబినెట్‌లోనే 6 గ్యారంటీలకు చట్టబద్ధత తెస్తామన్నారు 30 క్యాబినెట్‌లైనా ఊసే లేదు అని హరీశ్‌రావు ధ్వజమెత్తారు. ఇచ్చిన హామీల అమలు గురించి ఎవరైనా అడుగు తారేమో అని రాహుల్ గాంధీ తెలంగాణ ముఖం చూడట్లేదు. రేవంత్ రెడ్డిని ఎవడు నమ్మిటట్టు లేదని రాహుల్ గాంధీ వచ్చి మాటిచ్చాడు. 4,000 పెన్షన్ ఇప్పిచ్చే గ్యారెంటీ నాది అన్నాడు రాహుల్ గాంధీ. వందరోజుల్లో హామీలు అమలు చేస్తామన్నావు ఏమైంది. అందుకే ఈ బాకీ కార్డును విడుదల చేసాం. 18 ఏళ్లు నిండిన ప్రతి అక్కకు చెల్లెకు మహాలక్ష్మి కింద రూ. 2,500 ఇస్తామన్నారు. మాట్లాడితే మహిళలను కోటీశ్వరులని చేస్తామంటారు. ఎవరైనా అయ్యారా? ఈ బాకీ కార్డు లోకల్ బాడీ ఎన్నికల్లో బ్రహ్మాస్త్రం. ఇది కాంగ్రెస్ పాలిట ఉరితాడు అవుతుందని హరీశ్‌రావు తెలిపారు. యూరియా బస్తాలు ఇచ్చే తెలివి లేదు కానీ ఊరుకో మద్యం దుకాణం పెడతాడట. బ్రూవర్లు పెడతాడట. బెల్ట్ షాపులు పెడతారట. మొత్తానికి తాగుబోతుల తెలంగాణ చేస్తా అంటున్నడు రేవంత్ రెడ్డి. తులం బంగారం ఏమైంది రేవంత్ రెడ్డి? కనీసం కల్యాణ లక్ష్మి చెక్కుల పైసలు ఇస్తలేవు. విద్యార్థులకు 5 లక్షల భరోసా కార్డు అన్నారు ఒక విద్యార్థి కైనా ఇచ్చారా. రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తా అన్నావ్ కనీసం 5000 ఉద్యోగాలను ఇచ్చేవా రేవంత్ రెడ్డీ అని నిలదీసారు. రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తానని రాహుల్ గాంధీ అశోక్ నగర్ చౌరస్తాలో చెప్పిండు. నిజమే అని నిరుద్యోగ యువతీ యువకులు నమ్మారు. రాహుల్ గాంధీ మోసం చేశారు. ప్రియాంక గాంధీ హుస్నాబాద్‌లో నిరుద్యోగ భృతి 4000 ఇస్తామన్నారు ఇచ్చారా అని హరీశ్‌రావు మండిపడ్డారు. కేసీఆర్ చీరలు ఇచ్చారు నేను పట్టుచీరలు ఇస్తా అన్నాడు. పట్టుచీర లేదు ఉన్న చీర కూడా లేదు. మార్పు కాదు ఇది ఏమార్పు. నమ్మించి ఏమార్చి గొంతు కోసిండు రేవంత్ రెడ్డి. నీళ్ల విషయంలో అబద్దాలు, నియామకాల విషయంలో అబద్దాలు, నోరు తెరిస్తే అన్ని అబద్దాలే. కేసీఆర్ కిట్టు బంద్ అయింది. న్యూట్రిషన్ కిట్టు బంద్ అయింది. విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ బంద్ అయింది. 9 ఏళ్లలో రూ. 20వేల కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ డబ్బు చెల్లించాడు కేసీఆర్. విద్యార్థులను నిర్లక్ష్యం చేసి ఒక రూపాయి ఇయ్యని దద్దమ్మ ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం. ఎస్సీ, ఎస్టీ, బీసీ పిల్లలకు ఫీజులు కట్టకపోతే సర్టిఫికెట్లు లేని పరిస్థితి వచ్చిందన్నారు. ఆరోగ్యశ్రీ డబ్బులు ఇవ్వకపోవడంతో దావఖానాలో సేవలు బంద్ అయ్యాయని అన్నారు. రేవంత్ రెడ్డి కంచ గచ్చిబౌలిలో, బంజారాహిల్స్‌లో, జూబ్లీహిల్స్‌లో భూముల అమ్ముతా అని బయలుదేరిండు. సన్నవడ్లకు రూ. 1300 కోట్ల బోనస్ రేవంత్ రెడ్డి బాకీ పడ్డాడన్నారు. గ్రీన్ ఛానల్ పెట్టి హాస్టళ్లకి నిధులు విడుదల చేస్తానన్నావు కనీసం తిండి పెట్టే పరిస్థితి లేదన్నారు. గుంత పడితే ఫోన్ చేయండి అని ఆర్అండ్ బి మంత్రి కోమటిరెడ్డి అంటారు. కోమటిరెడ్డి నరకమంటే బాగా నరుకుతాడు కానీ గుంతపడని రోడ్డు ఎక్కడైనా ఉన్నదా.. ఫ్యూచర్ సిటీ అని లేని సిటీకి ఆరు లైన్ల రోడ్ వేస్తాడట. ఉన్న రోడ్లను మాత్రం పట్టించుకోరంట. రేవంత్ రెడ్డి ప్రభుత్వం పర్సంటేజ్ కు భయపడి కాంట్రాక్టర్లు టెండర్లు వేయని పరిస్థితి. పైసలు లేవు అంటాడు. మల్లన్న సాగర్ నుండి మూసిల నీళ్లు పోస్తా అని 7000 కోట్లతో ప్రాజెక్టు ప్రారంభించాడు. ఢిల్లీకి మూటలు కట్టడానికి, కాంట్రాక్టర్ల దగ్గర కమిషన్లు తీసుకోవడానికి, బీహార్ ఎన్నికలకు పంపడానికి పైసలు ఉన్నాయి గాని.. ఇచ్చిన గ్యారెంటీలు అమలు చేయడానికి పైసలు లేవు. గోదారి నీళ్లు కాళేశ్వరం ద్వారా కాలువల్లో పారుతుంటే కళ్ళుండి చూడలేని కబోదులు కాంగ్రెస్ నాయకులు.

## అక్టోబర్ 2న మద్యం, మాంసం దుకాణాల బంద్

(మొదటి తరువాయి)

గుర్తుచేశారు. సంబంధిత జీహెచ్ఎంసీ అధికారులు పర్యవేక్షణ చేపట్టి సరైన చర్యలు తీసుకోవాలని కమిషనర్ ఆదేశాలు జారీ చేశారు. ఈసారి గాంధీ జయంతి రోజునే దసరా రావడంతో మాంసం విక్రయదారులు అయోమయంలో పడ్డారు.మరోవైపు.. అక్టోబర్ 2వ తేదీ మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా తెలంగాణ వ్యాప్తంగా కూడా మాంసం షాపులతో పాటు మద్యం షాపులను కూడా మూసివేస్తున్నట్లు రేవంత్‌రెడ్డి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ప్రతి ఏడాది మహాత్మా గాంధీ జయంతికి తెలంగాణ వ్యాప్తంగా ఈ రూల్‌ను పాటిస్తున్న విషయం తెలిసిందే. అయితే ఈ ఏడాది మహాత్మా గాంధీ జయంతి, దసరా పండుగలు ఓకే రోజు వచ్చాయి. ఈ క్రమంలో మద్యం షాపులను ప్రభుత్వం మూసివేస్తూ నిర్ణయం తీసుకుంది. తెలంగాణలో దసరాను ఘనంగా చేసుకుంటారు. అయితే, ప్రభుత్వ నిర్ణయంపై ఏం చేయాలా అనే ఆలోచనలో మద్యం, మాంసం ప్రియులు ఉన్నారు.

## వైభవంగా శ్రీవారి బ్రహ్మోత్సవాలు

(మొదటి తరువాయి)

ముందు కళాబృందాల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడు, ఈవో అనిల్ కుమార్‌సింఘాల్, పలువురు బోర్డు సభ్యులు వాహన సేవలో పాల్గొన్నారు. బుధవారం ఉదయం 7గంటలకు రథోత్సవం, రాత్రి 8గంటలకు అశ్వవాహన సేవ అశ్వవాహన సేవతో స్వామి వారికి వాహన సేవలు ముగియనున్నాయి. గురువారం పుష్కరిణిలో చక్రత్తాళ్వారుకు స్నపన తిరుమంజనం, రాత్రికి ధ్వజావహరోహణంతో బ్రహ్మోత్సవాలు పరిసమాప్తమవుతాయి. శ్రీవారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం శ్రీవారి ఆలయంలో పవిత్రాలు, డ్రై ఫ్రూట్లు, రోజామాలల అలంకారంతో స్నపన తిరుమంజనం శోభాయమానంగా జరిగింది. ఆలయంలోని రంగనాయకుల మండపంలో జరిగిన ఈ కార్యక్రమంలో వివిధ రకాల ఫలాలు, పుష్పాలతో స్వామి, అమ్మవార్ల ఉత్సవమూర్తులను అందంగా అలంకరించారు. నీలి పవిత్రాలు, లవంగాలు, వట్టివేరు, తులసి, డ్రైఫ్రూట్లు, రోజామాలలతో శ్రీదేవి, భూదేవి సమేత శ్రీమలయప్పస్వామివారి ఉత్సవమూర్తులను అలంకరించారు. వివిధ రంగుల పుష్పాలు, ఫలాలు, సాంబ్రాణి, ధూపదీప నైవేద్యాల నడుమ రంగనాయకుల మండపం నూతనత్వాన్ని సంతరించుకుంది.ఈ సందర్భంగా పాలు, పెరుగు, తేనె, చందనం, పసుపు కొబ్బరినీళ్లు తదితర సుగంధద్రవ్యాలతో విశేషంగా అభిషేకం చేశారు.

# ప్రశాంతంగా స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు పటిష్ట కార్యాచరణ.

**-జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**
**-స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్.**





**అక్షర వేదం ప్రతినిధి:పెద్దపల్లి, సెప్టెంబర్ 30:**
పెద్దపల్లి జిల్లాలో ప్రశాంతంగా స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు పటిష్ట కార్యాచరణ అమలు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.
స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ పై జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మంగళవారం డిసిపి కరుణాకర్ తో కలిసి సమీకృత జిల్లా కలెక్టరేట్ లో సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ రాష్ట్రంలో ఎంపిటిసి, జెడ్పిటిసి , గ్రామ పంచాయతీ సాధారణ ఎన్నికల నిర్వహణకు రాష్ట్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసిందని అన్నారు. రెండు విడతలలో స్థానిక సంస్థలను, 3 విడతల్లో గ్రామ పంచాయతీ ఎన్నికలు జరుగుతాయని అన్నారు. జిల్లాలో మొదటి విడతలో 7 మండలాలు, రెండవ విడుదల ఆరు మండలాల్లో స్థానిక సంస్థల ఎన్నికల జరుగుతాయని అన్నారు. పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్ నిర్వహణకు ఏర్పాట్లు చేయాలని అన్నారు. సెన్సిటివ్, హైపర్ సెన్సిటివ్ పోలింగ్ కేంద్రాలను గుర్తించి అక్కడ అదనపు భద్రత బలగాలు ఉండేలా చూడాలని అన్నారు ఎన్నికల షెడ్యూల్ విడుదల జరిగిన నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తన నియమావళి వెంటనే ఎన్నికలు జరిగే గ్రామీణ ప్రాంతాలలో అమలులోకి రావడం జరుగుతుందని అన్నారు. ఎం.సి.సి నిబంధనల ప్రకారం తీసుకోవాల్సిన చర్యలను చేపట్టి మండల అధికారులు రిపోర్ట్ అందించాలని అన్నారు.ఓటర్లను ప్రభావితం చేసేలా ఎంసిసి నిబంధనలకు విరుద్ధంగా అర్బన్ ప్రాంతాలలో, సోషల్ మీడియా ద్వారా ఉల్లంఘనలు చేస్తే వారిపై ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం చర్యలు చేపట్టాలని అన్నారు. ఎన్నికల నిర్వహణకు అవసరమైన బ్యాలెట్ బాక్సులు సిద్దం చేశామని, సిబ్బందికి ఎన్నికల విధుల నిర్వహణ పట్ల శిక్షణ ఇచ్చేందుకు ఏర్పాట్లు కట్టుదిట్టంగా చేయాలని, శాంతి భద్రతలు కూడా అదుపులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.పొలింగ్ కేంద్రాలను పంచాయతీ కార్యదర్శులు పరిశీలించి ఎన్నికల నిర్వహణకు అవసరమైన వసతులు ఉన్నాయో లేదో చెక్ చేయాలని అన్నారు. పోలింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్ ద్వారా విధులు కేటాయించాలని అన్నారు.మండల కేంద్రాలలో నామినేషన్ స్వీకరణ కోసం అవసరమైన ఏర్పాట్లు చేయాలని అన్నారు. నామినేషన్ల స్క్రూటినీ , ఉపసంహరణ, గుర్తుల కేటాయింపు ప్రక్రియ పై సిబ్బందికి శిక్షణ అందించాలని అన్నారు. పోలింగ్ రోజు పాటించాల్సిన నిబంధనల, విధుల పై అధికారులకు ముందుగానే సమగ్ర అవగాహన కలిగి ఉండాలని అన్నారు.
పోటీలో ఉండే అభ్యర్థులు ఫైనల్ అయిన తర్వాత బ్యాలెట్ పేపర్ల ముద్రణ పర్యవేక్షణకు ప్రత్యేక అధికారులను నియమించాలని కలెక్టర్ ఆదేశించారు.
ఎన్నికల నిర్వహణకు అవసరమైన వాహనాలను ముందుగానే సిద్ధం చేసుకోవాలని అన్నారు.డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల వద్ద అవసరమైన ఏర్పాట్లు చేసేందుకు ఒక నోడల్ అధికారి నియమించాలని అన్నారు. జిల్లాలో ఎక్కడ కూడా రి -పోల్ జరగకుండా పటిష్ట ఏర్పాట్లు ఉండాలని అన్నారు. డిసిపి కరుణాకర్ మాట్లాడుతూ, స్ట్రాంగ్ రూమ్, నామినేషన్ సెంటర్, పోలింగ్ కేంద్రాల వద్ద అవసరమైన మేర పట్టిష్ట బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. అక్టోబర్ 9 నోటిఫికేషన్ విడుదల చేసిన దగ్గర నుంచి ఎస్.ఎఫ్.టి పని చేసేలా చర్యలు చేపట్టామని అన్నారు. గోదావరిఖని లోని ప్రభుత్వ డిగ్రీ & పీజి కళాశాల, మదర్ థెరిసా ఇంజనీరింగ్ కళాశాల వద్ద అవసరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. ప్రశాంతంగా ఎన్నికల నిర్వహణకు అవసరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఓటర్లను ప్రలోభ పెట్టేందుకు అక్రమంగా డబ్బు, మద్యం రవాణా చేస్తే తనిఖీలు చేపట్టే ఫీజ్ చేయడం జరుగుతుందని అన్నారు. రెవెన్యూ శాఖ అధికారులతో సమయంతో ఎన్నికల జరిగింది అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తామని అన్నారు. ఈ సమావేశంలో రమేష్, కృష్ణ రెవెన్యూ డివిజన్ అధికారులు బి.గంగయ్య, సురేష్ , జెడ్పీ సిఈఓ నరేందర్, డిపిఓ వీర బుచ్చయ్య జిల్లా నోడల్ అధికారులు, ఎన్నికల విభాగం, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల నిర్వహణకు జిల్లా యంత్రాంగం సంసిద్ధం

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష.**
**స్థానిక సంస్థల ఎన్నికల పై పత్రిక సమావేశం**



**అక్షర వేదం ప్రతినిధి:పెద్దపల్లి, సెప్టెంబర్-30:**
పెద్దపల్లి జిల్లాలో స్థానిక సంస్థలు (గ్రామ పంచాయతీలు, ఎంపిటిసి, జడ్పిటిసి) ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం సంసిద్ధంగా ఉందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ పై పత్రికా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, రాష్ట్రంలో ఎంపీటీసీ జడ్పిటిసి స్థానిక సంస్థలను రెండు విడతలలో మరియు గ్రామ పంచాయతీ ఎన్నికలు రెండు విడతలలో నిర్వహించేందుకు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ షెడ్యూల్ విడుదల చేసిందని , అదే ప్రకారం పెద్దపల్లి జిల్లాలో ఎన్నికలు జరుగుతాయని అన్నారు. జిల్లాలో ఎన్నికల ప్రక్రియ ప్రారంభమైనందున గ్రామీణ ప్రాంతాల్లో ఎం.సి.సి కోడ్ అమలు కావడం జరుగుతుందని అన్నారు.పెద్దపల్లి జిల్లాలో మొత్తం 13 మండలాల్లో 263 గ్రామ పంచాయతీలు, 2432 వార్డులు, జిల్లా వ్యాప్తంగా 2432 గ్రామ పంచాయతీ పోలింగ్ స్టేషన్లు, 273 పోలింగ్ లోకేషన్స్ ఏర్పాటు చేశారని ంతెలిపారు.ఓటర్ల వివరాల ప్రకారం పురుషులు 198728, మహిళలు 205439, ఇతరులు 14 మంది కలిపి మొత్తం 404181 మందికి ఓటు ఇవ్వడానికి అవకాశం ఉందని, ప్రతి విడతలో మండల వారీగా గ్రూప్ పంచాయతీ, ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల షెడ్యూల్ కు అనుగుణంగా నామినేషన్, పరిశీలన, పోలింగ్ తేదీలు నిర్ణయించామని అన్నారు.స్థానిక సంస్థ ఎన్నికలకు సరిపడా ఏర్పాట్లు, ఇంచార్జి నియామకాలు, బ్యాలట్ బాక్స్‌లు, పోలింగ్ బూత్‌లు, పార్టీ ప్రతినిధులతో సంప్రదింపులు, షెడ్యూల్ వివరాల అనుసరణ తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. అన్ని పార్టీల ప్రతినిధులు, ఎన్నికల అధికారులతో పాటు స్థానిక నాయకులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఎన్నికలు పారదర్శకంగా, నియమాల ప్రకారం ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు జిల్లా ఎన్నికల యంత్రాంగం సన్నద్ధంగా ఉందని అన్నారుపొలింగ్ కేంద్రాలను పంచాయతీ కార్యదర్శులు పరిశీలించి ఎన్నికల నిర్వహణకు అవసరమైన వసతులు ఉన్నాయో లేదో చెక్ చేస్తున్నారని, పోలింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్ ద్వారా విధులు కేటాయిస్తామని అన్నారు. మండల కేంద్రాలలో నామినేషన్ స్వీకరణ కోసం అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. నామినేషన్ల స్క్రూటినీ , ఉపసంహరణ, గుర్తుల కేటాయింపు ప్రక్రియ పై సిబ్బందికి శిక్షణ అందిస్తామని తెలిపారు. పోలింగ్ రోజు పాటించాల్సిన నిబంధనల, విధుల పై అధికారులకు ముందుగానే సమగ్ర అవగాహన కలిగి ఉండాలని అన్నారు. పోటీలో ఉండే అభ్యర్థులు ఫైనల్ అయిన తర్వాత బ్యాలెట్ పేపర్ల ముద్రణ పర్యవేక్షణకు ప్రత్యేక అధికారులను నియమించాలని కలెక్టర్ ఆదేశించారు. ఎన్నికల నిర్వహణకు అవసరమైన వాహనాలను ముందుగానే సిద్ధం చేసుకుంటున్నట్లు అన్నారు.డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల వద్ద అవసరమైన ఏర్పాట్లు చేసేందుకు ఒక నోడల్ అధికారి నియమించాలని అన్నారు. జిల్లాలో ఎక్కడ కూడా రి -పోల్ జరగకుండా పటిష్ట ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. అనంతరం పాత్రికేయులకు ఉన్న వివిధ సందేహాలను కలెక్టర్ నివృత్తి చేశారు. ఈ సమావేశములో నరేందర్, సీఈఓ జడ్పీ మరియు వీర బుచ్చయ్య, DPO పాల్గొన్నారు.

# అమ్మవారి స్మరణలో భవాని దీక్షాపరులు

**- భవాని స్వాములకు అన్నప్రసాద వితరణ:**
**బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వ్యాళ్ల హరీష్ రెడ్డి**



**అక్షరవేదం/గోదావరిఖని: సెప్టెంబర్30**
గోదావరిఖని జయదుర్గ ఆలయంలో భవాని దీక్ష మాల ధారణ స్వాములకు మంగళవారం విహెచ్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు, బి.ఆర్.ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వ్యాల్ల హరీష్ రెడ్డి,వ్యాల్ల శ్రావ్య హరీష్ రెడ్డి, దంపతులతో కలిసి అన్న ప్రసాదం( బిక్ష) వితరణ చేశారు. ఈ సందర్భంగా హరీష్ రెడ్డి మాట్లాడుతూ.. రామగుండం నియోజకవర్గంలో దసరా, శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుపుకోవాలని చెడుపై విజయం సాధించిన సందర్భంగా దసరా ఉత్సవాలు జరుపుకుంటారని రామగుండం నియోజకవర్గంలో కూడా రాక్షస పాలన సంహారం జరిగి రాబోయే రోజుల్లో ఘనంగా విజయ గర్వంతో ఉత్సవాలు జరుపుకునేలా అమ్మలగన్న అమ్మ జయ దుర్గ అమ్మవారు ఆశీస్సులు అందజేయాలని కోరారు. అమ్మవారి కంకణదీక్షా పరులు కొప్పుల ఈశ్వర్ అమ్మవారి సేవలో గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతం లో జయ దుర్గ ఆలయాన్ని నిర్మించి ఎంతోమంది భక్తులకు పారిశ్రామిక ప్రాంతంలో భక్తి విరాజిల్లేలా కృషి చేస్తున్నారని వారి సేవలను కొనియాడారు. ఎంతో భక్తిశ్రద్ధలతో భవాని మాల ధారణ చేసి అమ్మవారి స్మరణలో పాల్గొంటున్న భవాని మాలాధీక్షాపరులకు అన్న ప్రసాదం వితరణ చేయడం అదృష్టంగా భావిస్తానని అన్నారు. జగన్మాత శ్రీ జయ దుర్గ అమ్మవారు ఆశీస్సులు రామగుండం నియోజకవర్గ ప్రజలపై ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అంతర్గాం మాజీ జడ్పీటీసీ అముల నారాయణ, మూల విజయ రెడ్డి, జాహిద్ పాషా, సిగిరి రాము, పోలాడి శ్రీనివాస్ రావు, నడిపెల్లి సాయి, వంశీకృష్ణ, పోయిల రవి, కొండా సురేష్, రవీంద్ర చారి, బొడిగె శ్రీనివాస్, యుగంధర్, మొలుగూరి శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

# కల్వచర్లలో బతుకమ్మ మెగా లక్కీ డ్రా ఆకట్టుకుంది

**మహిళలు ప్రతి పండుగలో ఆనందం, జీవం తీసుకువస్తారు-**
**క్లబ్ అధ్యక్షులు మేకల మారుతి యాదవ్**





**అక్షర వేదం :సెప్టెంబర్ 30,రామగిరి**
కల్వచర్ల గ్రామంలో సద్దుల బతుకమ్మ పండుగ సందర్భంగా శ్రీ సాయి జ్యువెలెర్స్ గోదావరిఖని వారి సహకారంతో లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీకాలనీ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో బతుకమ్మ పేర్చిన ప్రతి ఆడపడుచుకి లక్కీ డ్రా కూపన్లు ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో విజేతలకు బహుమతులుగా మొదటి బహుమతి గ్రాము బంగారు దుర్గామాత ప్రతిమ,రెండవ బహుమతి అర గ్రాము బంగారు దుర్గామాత ప్రతిమ,మూడవ బహుమతి తులం వెండి బతుకమ్మ విజేతలను దసరా రోజు కల్వచర్లలోని వేణుగోపాల స్వామి ఆలయం ప్రాంగణంలో లక్కీ డ్రా ద్వారా ఎంపిక చేసి బహుమతులు అందజేస్తారు.అనంతరం లయన్స్ క్లబ్ అధ్యక్షులు మేకల మారుతి యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ ఆడపడుచుల ప్రతిభ, భక్తి ఆనందానికి ప్రతీక బతుకమ్మ.ప్రతి ఇంటిలో సాంప్రదాయాలను నిలబెట్టే ఈ పండుగను ఘనంగా జరపడం మన అందరి బాధ్యత. లయన్స్ క్లబ్ మహిళల భాగస్వామ్యాన్ని ప్రోత్సహిస్తూ,గ్రామాభివృద్ధి కార్యక్రమాలతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలను కూడా ముందుకు తీసుకువెళ్తుంది అని పేర్కొన్నారు.మాజీ జడ్పీటీసీ గంట వెంకటరమణ రెడ్డి మాట్లాడుతూ బతుకమ్మ పండుగ అనేది తెలంగాణ సాంప్రదాయాలకు అద్దం పట్టే అద్భుతమైన పండుగ.మహిళలంతా ఐక్యతగా,ఆనందంగా జరుపుకునే ఈ పండుగ మన సంస్కృతిని నిలబెడుతుంది.ఇటువంటి కార్యక్రమాలను శ్రీ సాయి జ్యువెలెర్స్ వారి సహకారంతో లయన్స్ క్లబ్ వంటి సంస్థలు ముందుకు వచ్చి సాంస్కృతిక,సామాజిక కార్యక్రమాలకు అండగా నిలవడం గ్రామానికి గర్వకారణం అని అన్నారు.ఈ కార్యక్రమంలో క్లబ్ సభ్యులు,గ్రామ ప్రజలు,మహిళలు పాల్గొన్నారు.

# పదవీ విరమణ పొందిన అధికారులను సన్మానించిన అడిషనల్ డిసిపి అడ్మిన్

**శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా గడపాలి**
**అడిషనల్ డిసిపి అడ్మిన్ శ్రీనివాస్**



**అక్షరవేదం/గోదావరిఖని: సెప్టెంబర్30**
రామగుండం పోలీస్ కమీషనర్ ఆఫీస్ లో మంగళవారం ఏర్పాటు చేసిన పదవీ విరమణ కార్యక్రమంలో పోలీస్ శాఖలో సుదీర్ఘ కాలం పాటు విధులు నిర్వర్తించి పదవీ విరమణ పొందిన పోలీసు అధికారులను అడిషనల్ డిసిపి అడ్మిన్ శ్రీనివాస్ శాలువా, పూలమాలతో సత్కరించి జ్ఞాపిక అందచేసి శుభాకాంక్షలు తెలియజేశారు. పదవీ విరమణ పొందిన ఆర్ శ్రీహరి ఆర్ ఎస్ ఐ, బి భాస్కర్ ఏ ఎస్ ఐ, కె. రమేష్ ఏ ఆర్ ఎస్ ఐ, సిహేచ్. లక్ష్మయ్య హెడ్ కానిస్టేబుళ్లు, కానిస్టేబుల్ గా ఎంపికై అంచలంచెలుగా పదోన్నతి పొంది కుటుంబ సభ్యుల సహకారంతో పదవి విరమణ పొందారు. ఈ సందర్భంగా అడిషనల్ డిసిపి అడ్మిన్ మాట్లాడుతూ... గతంలో పోలీసు వ్యవస్థ అత్యంత క్లిష్ట పరిస్థితులలో విధులను నిర్వర్తించి ప్రస్తుతం పోలీసు వ్యవస్థ ప్రశాంతంగా ఉండడానికి గల కారణమైన అధికారులకు, సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేశారు. పదవి విరమణ చేసిన మీరు ఇకపై కుటుంబ సభ్యులతో తమ శేష జీవితాన్ని ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఆనందంగా గడపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ శ్రీనివాస్, ఏఓ శ్రీనివాస్ , ఐ టీ కోర్ ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్ గౌడ్, రిజర్వ్ ఇన్స్పెక్టర్ లు దామోదర్, శ్రీనివాస్, వామన మూర్తి, మల్లేషం, సూపరింటెండెంట్ లు ఇంద్ర సేనా రెడ్డి, సందీప్, సిసి హరీష్, రామగుండం పోలీస్ కమీషనరేట్ పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు బోర్లా కుంట పోచలింగం, స్వామి, పదవి విరమణ అధికారుల కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కన్నులపండువగా దుర్గా దేవి తెప్పోత్సవం





**అక్షర వేదం రాయికల్ సెప్టెంబర్ 30**
దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. మండలంలోని ఇటిక్యాల గ్రామంలో నవదుర్గా సేవా సమితి ఆధ్వర్యంలో ప్రతిష్టించిన దుర్గాదేవి 9వ అవతారం సందర్భంగా గ్రామ శివారులో గల చెరువులో కన్నులపండువగా తెప్పోత్సావాన్ని నిర్వహించారు. అనంతరం మండపంలో భక్తి శ్రద్ధలతో వేద పండితులు మునుగోటి కౌశిక్ శర్మ ఉపేంద్ర శర్మ చండియాగం నిర్వహించి ప్రత్యేక పూజలు జరిపారు. ఈ కార్యక్రమంలో నవదుర్గ సేవా సమితి సభ్యులు స్వాములు గ్రామ ప్రజలు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు

## జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ను కలిసిన నూతనంగా గ్రూప్ 1 ఉద్యోగి



**అక్షర వేదం ప్రతినిధి:పెద్దపల్లి, సెప్టెంబర్ 30:** సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ను ఇటీవలె నియమితులైన గ్రూప్ 1 ఉద్యోగి ముత్యాల రాజశేఖర్ మర్యాదపూర్వకంగా కలిశారు.సెప్టెంబర్ 25న విడుదలైన గ్రూప్ 1ఫలితాలలో సిద్దిపేట జిల్లా కొండపాక మండలం శిరసానగండ్ల గ్రామానికి చెందిన ఎం. రాజశేఖర్ 447.5 మార్కులు, 683 వ ర్యాంక్ రావడంతో పెద్దపల్లి జిల్లా ఉపాధి కల్పనాధికారి గా ఎంపిక అయ్యారు.సెప్టెంబర్ 27న ముఖ్యమంత్రి చేతుల మీదుగా అపాయింట్మెంట్ ఆర్డర్స్ తీసుకున్న తర్వాత మంగళవారం కలెక్టరేట్ లోని ఛాంబర్ లో కలెక్టర్ మర్యాదపూర్వకంగా కలిసి, జిల్లా ఉపాధి కల్పనాధికారి గా బాధ్యతలు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధి కల్పనాధికారి తిరుపతిరావు, తదితరులు పాల్గొన్నారు.

## మాడల్ కోడ్ ఎన్నికలు పూర్తి అయ్యే వరకు ఉంటుంది


-జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**అక్షర వేదం ప్రతినిధి:పెద్దపల్లి, సెప్టెంబర్ 30:** మాడల్ కోడ్ పంచాయితీ ఎన్నికలు పూర్తి అయ్యే వరకు ఉంటుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. మంగళవారం రోజున జిల్లాలోని అన్ని రాజకీయ పార్టీ నాయకులతో కలెక్టరేట్లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ పంచాయతీ ఎన్నికలు పూర్తయ్యే వరకు మాడల్ కోడ్ అమలులో ఉంటుందని, ఫేజ్-2 , ఫేజ్-3 లో మాత్రమే ఎన్నికలు జరుగుతాయని, ఫేజ్ -1 లో ఎన్నికలు జరగవని, అభ్యర్థులు ఏమైనా ప్రకటనలు ఇవ్వాలనుకుంటే సంబంధిత ఆర్డీవోల దగ్గర అనుమతి పొందాలని, ఏమైనా సమస్యలు ఉంటే మండల స్థాయిలో ఎం.పీ.డీ.వో.లను, జిల్లాస్థాయిలో జడ్పీ.సీ.ఈ.ఓ, డి.పి.ఓ.లను సంప్రదించాలని అన్నారు.
ఈ కార్యక్రమంలో జె.డ్పి సీ.ఈ.ఓ. నరేందర్, డి.పి.ఓ. వీర బుచ్చయ్య, అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు,పాల్గొన్నారు.

## పిర్జాదిగూడ 25 డివిజన్లో ఘనంగా సద్దుల బతుకమ్మ

– పాల్గొన్న మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి,25వ డివిజన్ మాజీ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి.



**అక్షర వేదం/మేడ్చల్ మల్కాజిగిరి/మేడిపల్లి: పిర్జాదిగూడ,సెప్టెంబర్ 30,**
పీర్జాదిగుడా మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో 25వ డివిజన్ లోని విహారిక కాలనీ,శ్రీ సాయి నగర్ కాలనీ,సాయి హిల్స్ కాలనీ,క్రాంతి కాలనీ మరియు పలు డివిజన్ లలో సద్దుల బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి,స్థానిక 25వ డివిజన్ మాజీ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి. డివిజన్ లోని కాలనీ లలో మహిళలు,యువతులు రంగురంగుల పూలతో బతుకమ్మ లు పేర్చి సంప్రదాయ బద్ధంగా సద్దుల బతుకమ్మ పండుగను అంగరంగ వైభవంగా ఆటపాటలతో ఆనందంగా జరుపుకున్నారు..ఈ కార్యక్రమంలో 25వ డివిజన్ కాలనీ ల అధ్యక్ష కార్యదర్శులు,మహిళలు,యువతీయువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పదవి విరమణ పొందిన కార్మికునికి ఘనంగా సన్మానం



**అక్షర వేదం:సెప్టెంబర్ 30,రామగిరి.** గుండేటి రవీందర్ సింగరేణి లో ఇ.ఎరి ఫిట్టర్,సీనియర్ మెకానిక్ గా విది నిర్వహణ లో అంకిత భావంతో 38 సంవత్సరాలుగా పని చేసి అధికారుల,కార్మికుల మన్ననలు పొంది ఈ రోజు పదవి విరమణ పొందిన సందర్భంగా బాల్య మిత్రులు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా వారి శేష జీవితం ఆయురారోగ్యాలతో,కుటుంబ సభ్యుల తో ఆనందంగా ఉండాలని ఆ భగవంతుని వేడుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో గౌతం శంకరయ్య,దీటి సహదేవ్,కందాల సదానందం,దేవ శ్రీనివాస్,దాసరి మల్లేష్,ఖాజా రాహమతుల్ల,కొట్టే భీమయ్య,కామిని రాజేశం,పాషా తది తరులు పాల్గొన్నారు.

# ఇండియా బుక్ ఆఫ్ రికార్డు లో చోటు సాధించిన సెంటినరీ కాలనీకి చెందిన తండ్రి కొడుకులు




India Book of Records
Extraordinary feats... Extraordinary people
CERTIFICATE
THE HIGHEST MOUNTAIN PEAK OF EUROPE WAS SUMMITED BY A FATHER-SON DUO
The record for summiting the highest mountain peak of Europe was set by Vivekanandha Reddy Lenkala (born on July 13, 2011) of Peddapalli, Telangana. He, along with his father, summited the highest mountain peak of Europe, 'Mount Elbrus' Western peak (5,642 m) at 6 A.M. on August 3, 2025, with a cause 'Say No To Drugs', at the age of 14 years and 21 days, as confirmed on August 23, 2025.
Date : September 11, 2025
Dr. Biswaroop Roy Chowdhury
Chief Editor
India Book of Records
India Book of Records is registered with the Government of India with RNI no HARENG/2010/32259.




**అక్షర వేదం ప్రతినిధి:పెద్దపల్లి సెప్టెంబర్ 30:** రామగిరి మండల్ సెంటనరీ కాలనీ కి చెందిన మౌంటైనేర్ మాస్టర్ లెంకలా వివేకానంద రెడ్డి మరియు వారి తండ్రి ఇంటర్నేషనల్ మౌంటినీర్ గిన్నిస్ వరల్డ్ రికార్డ్ హోల్డర్ లెంకల మహిపాల్ రెడ్డి , వీరిద్దరూ కలిసి యూరప్ ఖండంలోనే అత్యంత ఎత్తైన శిఖరం అయినటువంటి మౌంట్ ఎల్బ్రో స్ (5642 మీటర్ల) అనే పర్వతాన్ని ఆగస్టు 3/ 2025 తారీఖున అధిరోహించడం జరిగింది . ఈ సందర్భంగా మత్తు పదార్థాల పట్ల అవగాహన కలిపించే సే నో టు డ్రగ్స్ అనే బ్యానర్ ని పర్వతంపై ప్రదర్శించడం జరిగింది, కాగా తెలంగాణ నుండి పర్వతాన్ని అధిరోహించిన మొట్టమొదటి తండ్రి కొడుకులుగా ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ లో చోటు సాధించారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్ ను తీసుకోవడం జరిగింది . ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇలాంటి ఎన్నో పర్వతాలు అధిరోహించి జిల్లాకు మరియు రాష్ట్రానికి పేరు తీసుకురావాలని కలెక్టర్ కోరారు కాగా ఈ సందర్భంగా మాస్టర్ వివేకానంద రెడ్డి మాట్లాడుతూ కలెక్టర్ ఇచ్చిన ప్రోత్సాహంతో మరిన్ని విజయాలు సాధిస్తానని తెలపడం జరిగింది ఈ విజయాన్ని పెద్దపెల్లి జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రవీణ్ రెడ్డి తో పాటు పలువురు అధికారులు అభినందించారు

# ప్రోత్సహిస్తే తెలంగాణ ఆటగాళ్లు ప్రతిభ కనబరచగలరు

-తెలంగాణ ప్రభుత్వ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి జయేష్ రంజన్
-క్లోజ్డ్ స్క్వాష్ ఛాంపియన్‌షిప్-25 గెలుచుకున్న ధ్రువ్ కుమార్, ఆర్యా ద్వివేది

**హైదరాబాద్, సెప్టెంబర్ 30 (అక్షర వేదం) :** గేమ్‌పాయింట్ ఆధ్వర్యంలో టీ.ఎస్.ఆర్.ఏ, ఎస్.ఆర్.ఎఫ్.ఐ ఆధ్వర్యంలో నిర్వహించిన గేమ్‌పాయింట్ తెలంగాణ స్టేట్ క్లోజ్డ్ స్క్వాష్ ఛాంపియన్‌షిప్-2025లో పురుషుల విభాగంలో ధ్రువ్ కుమార్ గంగశెట్టి, మహిళల విభాగంలో ఆర్యా ద్వివేది విజేతలుగా నిలిచారని గేమ్‌పాయింట్ సీఈవో




ఆదిత్య రెడ్డి మంగళవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ముఖ్య అతిథిగా తెలంగాణ ప్రభుత్వ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి జయేష్ రంజన్ ఐఏఎస్ ముఖ్య అతిథిగా హాజరై విజేతలకు సత్కారం చేసి, ఆటగాళ్లను మరింత ప్రతిభ కనబరచాలని ప్రోత్సహించినట్లు తెలిపారు. బాయ్స్ అండర్ 13లో ప్రభాస్ కొండపర్తి ఇషాన్ షేక్‌ను ఓడించగా గర్ల్స్ అండర్ 15లో ధృతి గాంజి అన్యప్రశాంత్ నిచానీపై విజయం సాధించింది. బాయ్స్ అండర్ 17లో రోహన్ ఆరిగల విశ్మయ్ ప్రభును ఓడించాడు. మెన్స్ ఓవర్ 35లో సుర్వేష్ చౌహాన్ సందీప్ కొండపర్తిని ఓడించాడు. మెన్స్ ఓవర్ 40లో రమిత్ సింగ్ మయాంక్ మల్హాన్‌ను ఓడించాడు. మెన్స్ ఓవర్ 45లో భరత్ దానం ప్రియతోష్ దూబేపై విజయం సాధించాడు.

## అమ్మవారి ఆశీస్సులతో అందరం బాగుండాలి

- ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



**అక్షర వేదం/ వనపర్తి :**
దుర్గామాత ఆశీస్సులతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో బాగుండాలని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి కోరారు.
మంగళవారం రాజపేట, ఏదుల, చెన్నారం, గోపాల్పేట, పొల్కేపహాడ్, బుద్ధారం గ్రామంలో శరన్నవరాత్రుల్లో భాగంగా గ్రామాల్లో ప్రతిష్టించిన దుర్గ మాత మండపాలను సందర్శించి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు.
ఈ సందర్భంగా మండపాల వద్ద ఏర్పాటుచేసిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే భక్తులకు అన్నప్రసాదాన్ని అందించారు.
గ్రామస్తుల కోరిక మేరకు ఏదుల గ్రామంలోని పురాతనఆలయాన్ని అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తాననీ ఎమ్మెల్యే పేర్కొన్నారు.కార్యక్రమంలో గోపాల్పేట ఉమ్మడి మండలం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ సత్యశీల రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా యూత్ అధ్యక్షులు వాకిటి ఆదిత్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


## కన్నుల పండగగా దుర్గా దేవి తెప్పోత్సవం






**అక్షర వేదం రాయికల్ సెప్టెంబర్ 30:** దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. మండలంలోని ఇటిక్యాల గ్రామంలో నవదుర్గా సేవా సమితి ఆధ్వర్యంలో ప్రతిష్టించిన దుర్గాదేవి 9వ అవతారం సందర్భంగా గ్రామ శివారులో గల చెరువులో కన్నుల పండువగా తెప్పోత్సావాన్ని నిర్వహించారు. అనంతరం మండపంలో భక్తి శ్రద్ధలతో వేద పండితులు మునుగోటి కౌశిక్ శర్మ మరియు ఉపేంద్ర శర్మ చండియాగం నిర్వహించి ప్రత్యేక పూజలు జరిపారు. ఈ కార్యక్రమంలో నవదుర్గ సేవా సమితి సభ్యులు స్వాములు గంగపుత్ర సభ్యులు గ్రామ ప్రజలు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు

## పలు మండపాలలో దుర్గామాతను దర్శించుకున్న మాజీ మంత్రి



**అక్షర వేదం/ వనపర్తి:**
మండల అధ్యక్షులు వనం రాములు మరియు పట్టణ అధ్యక్షుడు దిలీప్ రెడ్డి ఆధ్వర్యంలో శరన్నవరాత్రుల సందర్భంగా షాగాపూర్ గ్రామంలో మరియు పెబ్బేర్ పట్టణంలోని భవాని సేన మరియు కర్రే స్వామి పిలుపు మేరకు చౌడేశ్వరి టెంపుల్ లోని అమ్మవారిని అలాగే కన్యకపరమేశ్వరి టెంపుల్ మండపాలలో వెలిసిన సరస్వతి అవతారములో ఉన్న దుర్గామాతలను నిర్వాహకుల ఆహ్వానం మేరకు దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.పెబ్బేరు మండల నాయకులు సాదరంగా ఆహ్వానించి మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ని ఘనంగా సత్కరించారు.మాజీ మంత్రి మాట్లాడుతూ అత్యంత భక్తిశ్రద్ధలతో,కఠిన దీక్షలతో లోకకళ్యాణం కోసం మహిళలు,భక్తులు దుర్గామాతను పూజించడం సంస్కృతి, సాంప్రదాయాలు భావితరాలకు స్ఫూర్తిదాయకం అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు వనం రాములు, పట్టణ పార్టీ అధ్యక్షులు దిలీప్ కుమార్ రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ కరుణ శ్రీ సాయినాథ్ వైస్ చైర్మన్ కర్రేస్వామి నందిమల్ల అశోక్, రవీందర్ రెడ్డి, సందీప్ రెడ్డి, మన్యం, బాల్ చంద్ర రెడ్డి, మధు తదితరులు ఉన్నారు.

## శ్రీనివాస్ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ మంత్రి



**అక్షర వేదం/ వనపర్తి:**
గోపాల్ పేట మండలం సాకలిపల్లి గ్రామ బి.ఆర్.ఎస్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి వారి తండ్రి రామ్ రెడ్డి మరణించిన విషయం తెలుసుకున్న మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి వారి స్వగృహానికి వెళ్లి పార్థీవ దేహానికి పూలమాలలు సమర్పించి నివాళులు అర్పించారు అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సంతాపం తెలిపారు.ఈ కార్యక్రమంలోనందిమల్ల. అశోక్,మాజీ సర్పంచ్ తిరుపతయ్య,శేషిరెడ్డి,ఆనంద్ రెడ్డి,మునీష్,సుధాకర్ రెడ్డి ఉన్నారు.

# స్వేచ్ఛాయుతమైన,పారదర్శకమైన ఎన్నికలు నిర్వహించాలి

## - జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ కుమార్ దీపక్



**అక్షర వేదం , మంచిర్యాల్ సెప్టెంబర్ 30**
మంచిర్యాల జిల్లాలో 2వ సాధారణ పంచాయతీ ఎన్నికల నిర్వహణ జిల్లాలో స్వేచ్ఛాయితంగా, పారదర్శకంగా, నిష్పక్షపాతంగా జరిగే విధంగా ఎన్నికల అధికారులు విధులు నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో జెడ్ పి టి సి, ఎం పి టి సి ఎన్నికలు 2 విడతలలో, సర్పంచ్ వార్డు సభ్యుల ఎన్నికలు 3 విడతలలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి జిల్లాలో పకడ్బందీగా అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని, 24 గంటలలో ప్రభుత్వ కార్యాలయాలలో, 48 గంటలలో పబ్లిక్ ప్లేసెస్ లలో, 72 గంటలలో పూర్తిగా రాజకీయ పార్టీలకు సంబంధించిన ఫ్లెక్సీలు, ఇతర ప్రచార సంబంధిత అంశాలను తొలగించడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికలకు సంబంధించి సభలు, సమావేశాలు నిర్వహించుకునేందుకు సంబంధిత అధికారుల నుండి అనుమతులు తప్పనిసరిగా పొందాలని, సరైన అనుమతి లేకుండా నిర్వహించకూడదని తెలిపారు. ఎన్నికల నిర్వహణలో భాగంగా ఫ్లయింగ్ సర్వేయలెన్సు టీం, స్టాటిస్టిక్స్ సర్వేయాలెన్స్ టీం లను ఏర్పాటు చేసి నిరంతరం పర్యవేక్షించడం జరుగుతుందని, నోడల్ అధికారులు, రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారులు, ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులకు ఎన్నికల నిర్వహణపై శిక్షణ అందించడం జరిగిందని తెలిపారు. స్ట్రాంగ్ రూమ్, బ్యాలెట్ బాక్స్, బ్యాలెట్ పేపర్ ఇతర ఎన్నికల సంబంధిత ప్రతి అంశంలో అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఫిర్యాదుల పరిష్కారం కోసం ప్రత్యేక అధికారులను నియమించడం జరిగిందని, పెయిడ్ న్యూస్ సంబంధించి ప్రత్యేకంగా పర్యవేక్షించి సంబంధిత రాజకీయ పార్టీ, అభ్యర్థి ఖాతాలో జమ చేయడం జరుగుతుందని తెలిపారు. ఓటర్లను ప్రభావితం చేసే అంశాలపై ప్రత్యేక దృష్టి సారించి ఎన్నికల ప్రవర్తన నియమావళి ఖచ్చితంగా అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. పోలీస్, సంబంధిత శాఖల సమన్వయంతో సాధారణ పంచాయతీ ఎన్నికలను నిష్పక్షపాతంగా, స్వేచ్ఛ వాతావరణం లో శాంతియుతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు.

# సి 5 కంపెనీ యజమాన్యం నిర్లక్ష్యం

**కాంట్రాక్ట్ కార్మికులకి అందని లాభాల వాటా**




**అక్షర వేదం: సెప్టెంబర్ 30,రామగిరి**
సింగరేణి లాభాల వాటికి సింగరేణిలో కాంట్రాక్ట్ కార్మికులకు రేవంత్ సర్కార్ ప్రజా ప్రభుత్వం. సింగరేణిలో కాంట్రాక్ట్ కార్మికులను గుర్తించి 5500 రూపాయలు సింగరేణి లాభాల వాటా కాంట్రాక్టర్ కార్మికులకు చెందాలని నిర్ణయం చేయడం జరిగింది.సింగరేణి కార్మికులతో పాటుగా 29వ తేదీ రోజు వేయాలని నిర్ణయించినప్పటికీ.తెలంగాణలో దసరా అయినటువంటి అతిపెద్ద పండుగ రోజుకు ముందే కాంట్రాక్ట్ కార్మికులకి 5500 చెందాలని ఉద్దేశంతో సింగరేణి పంపించినప్పుడు కూడా ఓ బి సి 5 క్యాంప్ కి చెందిన అధికారుల నిర్లక్ష్యంతో కార్మికుల మాస్టర్ లిస్టు సింగరేణికి సబ్మిట్ చేయాలని నిర్ణయించినప్పటికీ ఆ యొక్క లిస్టులో సి 5 కంపెనీ యజమాన్యం నిర్లక్ష్యం వల్ల కంపెనీ ఇచ్చినటువంటి ఫార్మాట్ లో మాస్టర్లు ఐడి కార్మికుల యొక్క ఐడి కార్మికుల యొక్క అకౌంట్ నెంబర్ అప్డేట్ చేయనందున సి 5 ఓబి కంపెనీ కాంట్రాక్ట్ కార్మికుల 5500 దసరాకి అందడం లేదని
ఐఎన్టీయూసి సింగరేణి కోల్ మైన్స్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు ఉడత శంకర్ ఆరోపించారు.ఈ కార్యక్రమంలో నాయకులు కిరణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## లయన్ డాక్టర్ ఈ సూర్యనారాయణకు లయన్ డిస్ట్రిక్ట్ 320-ఏ జిల్లా బెస్ట్ కల్చరల్ కో-ఆర్డినేటర్ అవార్డు





**హైదరాబాద్, సెప్టెంబర్ 30 (అక్షర వేదం) :**
లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ అపూర్వ అధ్యక్షులు, సాంస్కృతిక, సామాజిక సేవకులు లయన్ డాక్టర్ ఈఎస్ సూర్య నారాయణకు లయన్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 320-ఏ జిల్లా బెస్ట్ కల్చరల్ కో-ఆర్డినేటర్ అవార్డు-2024-25ను డిస్టిక్ 320ఏ 2024-25 గవర్నర్ లయన్ డాక్టర్ కోటేశ్వరరావు, 2025-26 జిల్లా గవర్నర్ లయన్ డాక్టర్ మహేందర్ కుమార్ రెడ్డిలు శ్రీ చక్రి అవార్డు డిస్ట్రిక్ట్ 320-ఏ ప్రధానోత్సవ కార్యక్రమాన్ని హైదరాబాద్ లో ఘనంగా నిర్వహించి అందజేశారు. ఈ అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా లయన్ ఆర్ సునీల్ కుమార్, ఇంటర్నేషనల్ బెస్ట్ డైరెక్టర్ తో పాటు జిల్లా 320-ఏ ఫస్ట్ వీడిజి లయన్ సురేష్ జాగ్నా, సెకండ్ వీడిజీ లయన్ డాక్టర్ శశాంక్, అపార్ట్ అవార్డు కమిటీ చైర్మన్ లయన్ పి.ఆర్.కె.నాగరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎల్.సీ.హెచ్ అపూర్వ చాప్టర్ ప్రెసిడెంట్ లయన్ సుధాకర్, సెక్రటరీ లయన్ మహేష్, ట్రెజరర్ లయన్ నైనా దేవి, తదితరులు సూర్య నారాయణకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## మహాలక్ష్మి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా వీరలక్ష్మిగా దర్శనమిచ్చిన అమ్మవారు



**అక్షర వేదం/వెంకటేశ్వరపల్లి సన్నూరు ,వరంగల్ జిల్లా:-సెప్టెంబర్ 30.**
వరంగల్ జిల్లా వెంకటేశ్వరపల్లి, స్వయంవ్యక్త శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయం సన్నూరులో నిర్వహిస్తున్న శ్రీ మహాలక్ష్మి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మంగళవారం తొమ్మిదవ రోజున వీరలక్ష్మీ అమ్మవారుగా దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తల మండలి,ఆలయ అభివృద్ధి కమిటి,ఆలయ అనువంశిక పూజారులు, వికాస తరంగిణి సభ్యులు,సన్నూరు సేవా బృందం,భక్తులు తదితరులు పాల్గొన్నారు.ఈ రోజు అమ్మవారిని ఎరుపురంగు పట్టువస్త్రతోఅలంకరింపజేసి,శాకాన్నం, కలుహోర ప్రసాదాన్ని నైవేద్యంగా సమర్పించి అమ్మవారిపై ఉన్న భక్తిని చాటుకున్నారు.ఈ సందర్భం పురస్కరించుకొని ఆలయ అనువంశిక ఆలయ అర్చకులు శ్రీమాన్ ఎ.వి రంగాచార్య ఆ అమ్మ దివ్య ఆశీస్సులు భక్తుల ఎడ ఉండటానికి గాను కడురమణీయంగా, దివ్యంగా పూజా సంకల్పం కావించారు.

## నైపుణ్యాభివృద్ధి కోర్సుల శిక్షకురాలిగా పనిచేయడానికి మహిళల నుండి దరఖాస్తుల ఆహ్వానం



**అక్షర వేదం:సెప్టెంబర్ 30,రామగిరి**
2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాల సింగరేణి సేవా సమితి అధ్వర్యంలో నిర్వహించనున్న డిటిపి (కంప్యూటర్),స్పోకెన్ ఇంగ్లీష్, జూట్ బ్యాగ్స్ తయారీ మొదలగు నైపుణ్యాభివృద్ధి కోర్సుల శిక్షకురాలుగా పనిచేయడానికి ఆసక్తి, అర్హత, అనుభవం గల సింగరేణి ఉద్యోగుల కుటుంబ మహిళలు, పరిసర గ్రామాల మహిళల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం మంగళవారం ఒక ప్రకటనలో తెలియజేశారు.దరఖాస్తుతో పాటు సంబంధిత విభాగంలో అనుభవ ధృవీకరణ పత్రాలు, ఆధార్ కార్డ్, విద్యార్హత ధ్రువీకరణ పత్రాలు జతచేసి రామగుండం-3 ఏరియా జీ.ఎం.కార్యాలయంలోని పర్సనల్ విభాగం నందు తేది: 08.10.2025. సాయంత్రం 5 గంటల లోపు అందజేయాలని కోరారు. ఇతర వివరాలకై ఏరియా పర్సనల్ విభాగం నందు సంప్రదించాలని తెలిపారు.

# కల్వచర్ల గ్రామంలో వెల్లివిరిసిన పువ్వుల పండుగ



**అక్షర వేదం సెప్టెంబర్ 30, రామగిరి**
రామగిరి మండలం కల్వచర్ల గ్రామ ప్రజలు ఆనందోత్సవాల మధ్య సద్దుల బతుకమ్మ పండుగను ఘనంగా నిర్వహించుకున్నారు. గ్రామ ప్రజలను వినోద పరచడానికి ఈ ఉత్సవాన్ని బ్రహ్మోత్సవం చేయడానికి రేండ్ల శారద కుమారస్వామి గ్రామ ప్రజలను సంతోషపరచడానికి ముఖ్యఅతిథిగా డా శ్రీనివాస్, యూట్యూబ్ స్టార్లు అయిన సుమన్ గౌడ్, రవళి,ఎర్రన్న ను ఆహ్వానించి గ్రామ ప్రజలను అలరించాల్సిందిగా కోరడం జరిగింది. కోరిన వెంటనే వారికున్న షెడ్యూల్ను వదులుకొని శారదకుమారస్వామి ల మాటమీద గౌరవంతో గ్రామానికి వచ్చి వారి వారి హాస్యవల్లరి తో గ్రామ ప్రజలను అలరించడం జరిగింది.శారద మాట్లాడుతూ ప్రకృతిని ఆరాధిస్తూ పూలనే దేవుళ్ళుగా భావించే మన తెలంగాణ లోని అతిపెద్ద పండుగ బతుకమ్మ మన సంస్కృతి సాంప్రదాయాలకు బంధాలకు అనుబంధాలకు నిదర్శనం ఈ బతుకమ్మ పండుగ.తొమ్మిది రోజుల బతుకమ్మ పండుగ గురించి వివరిస్తూ తెలంగాణ ఆడబిడ్డల పెద్ద పండుగ బతుకమ్మ పండుగ మన సంప్రదాయాలను ఎవరు మర్చిపోవద్దని తెలిపారు.గ్రామ ప్రజలు ముఖ్యంగా మహిళలు మాట్లాడుతూ సద్దుల బతుకమ్మ పండుగను రేండ్ల శారదకుమారస్వామి ల సేవలను స్మరించుకుంటూ ఈ పండుగను మరింత ఆనందోత్సవాల మధ్య జరుపుకున్నామని వారికి కృతజ్ఞతలు తెలిపారు.

# జోడు శ్రీనివాస్ అక్రమ అరెస్ట్ పై జిల్లా ఎస్ పి విచారణ చేపట్టాలి

**మాజీ ఎం ఎల్ ఏ పుట్ట మధుకర్ డిమాండ్**



**అక్షర వేదం / కాటారం,సెప్టెంబర్ 30**
మండల బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జీ జోడు శ్రీనివాస్ అరెస్టుపై భూపాలపల్లి జిల్లా ఎస్పీ విచారణ చేపట్టాలని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ డిమాండ్ చేశారు. మంగళవారం కాటారం మండల కేంద్రమైన గారేపల్లిలో గల అంబేద్కర్ చౌరస్తాలో కాటారం సబ్ డివిజన్ పరిధిలోని కాటారం, మహాదేవపూర్, మహా ముత్తారం, పలిమేల, మలహర్ మండలాల బీఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి పాత్రికేయుల సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా పుట్ట మధు మాట్లాడుతూ మంథని నియోజకవర్గంలో పోలీసులు ఖాకి దుస్తులు ధరించిన కాంగ్రెస్ కార్యకర్తలుగా పనిచేస్తున్నారని దుయ్యబట్టారు. ఖాకీ దుస్తులు ధరించిన పోలీసుల కంటే, అదే ఖాకీ దుస్తులు ధరించిన సఫాయి కార్మికులు నీతిగా, నిజాయితీగా పనిచేస్తున్నారని పేర్కొంటూ, అక్కడే ఉన్న సఫాయి కార్మికుడు వెంకట్ కి శాలువా కప్పి సన్మానం చేశారు. జోడు శ్రీనివాస్ ను అర్ధరాత్రి అరెస్టు చేయడం దారుణమని విమర్శించారు. బీఆర్ఎస్ కార్యకర్తలపై అక్రమ కేసులు పెడుతూ భయభ్రాంతులకు గురిచేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐదు మండలాలకు చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు, మహిళ నాయకులు పాల్గొన్నారు.

# మరిపెడ మాజీ మున్సిపల్ కౌన్సిలర్ వీసారపు ప్రగతి శ్రీపాల్ రెడ్డి ఆధ్వర్యంలో

**శ్రీశ్రీశ్రీ దుర్గామాత శరన్నవరాత్రి ఉత్సవాల్లో ఘనంగా హనుమాన్ చాలీసా పారాయణం**




**అక్షర వేదం /మరిపెడ :-సెప్టెంబర్ 30.**
మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపల్ కేంద్రంలోని కొనసాగుతున్న శ్రీశ్రీశ్రీ దుర్గామాత శరన్నవరాత్రి ఉత్సవాలు మంగళవారం సాయంత్రం విశేషంగా అలరించాయి. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ నిర్వాహకులు, మరిపెడ మాజీ మున్సిపల్ కౌన్సిలర్ వీసారపు ప్రగతి శ్రీపాల్ రెడ్డి ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో శ్రీ హనుమాన్ చాలీసా పారాయణం కార్యక్రమం నిర్వహించారు.ఈ పారాయణంలో ఖమ్మం నుండి వచ్చిన ప్రముఖ గాయకుడు శ్రీ అల్లం రవికుమార్ బృందం అద్భుతమైన గానంతో భక్తులను అలరించారు. గానం సాగినంతసేపు భక్తులు దైవానందంలో మునిగి తేలారు. భక్తిపూర్వక వాతావరణంలో మాత దుర్గామాత ఆలయ ప్రాంగణం ఘనంగా మార్మోగింది.ఉత్సవ కమిటీ తరపున మరిపెడ మున్సిపల్ మాజీ కౌన్సిలర్ వీసారపు ప్రగతి శ్రీపాల్ రెడ్డి మాట్లాడుతూ,నవరాత్రి ఉత్సవాలు మన సమాజంలో ఐక్యతకు, ఆధ్యాత్మికతకు, ధర్మబద్ధతకు ప్రతీక. హనుమాన్ చాలీసా పారాయణం ద్వారా ప్రతి హృదయంలో భక్తి స్ఫూర్తి నింపాలని, మాత దుర్గాదేవి ఆశీస్సులతో ప్రతి కుటుంబం సుఖశాంతులతో, విజయాలతో క్షేమంగా ఉండాలని మనసారా కోరుకుంటున్నాను. అని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు, అలువాల ఉపేందర్ ప్రజాపతి , భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సవాన్ని విజయవంతం చేశారు.

# మండలంలో స్థానిక ఎన్నికల కోడ్ అమలు ఎంపీడీవో ఆంజనేయ రెడ్డి



**అక్షర వేదం మల్దకల్ ప్రతినిధి సెప్టెంబర్ 30**
తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషన్ వారి ఆదేశాలు మేరకు ఎన్నికల నోటిఫికేషన్ జారీ అయినట్లు సోమవారం నుంచి ఎన్నికల కోడ్ అమలులో ఉన్నట్లు జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల అభివృద్ధి అధికారి అంజనేయ రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన తెలియజేస్తూ ఎన్నికల నిర్వహణలతో ప్రత్యక్షంగా గాని పరోక్షంగా గాని సంబంధం ఉన్న అన్ని రకాల పోస్టింగులపై పూర్తిగా నిషేధించబడినట్లు ఆయన తెలిపారు. ఈ క్రమంలోనే లౌడ్ స్పీకర్లు వాడడం, బహిరంగ సమావేశాలు నిర్వహించడం. లాంటి పలు నిబంధనలను ఎన్నికల కమిషన్, జిల్లా కలెక్టర్ తెలియజేయడం జరిగిందన్నారు. ఈ దిశలోనే ఎన్నికల ప్రక్రియ పూర్తి అయ్యేవరకు ఎన్నికల కోడ్ అమలులో ఉంటుందని ఆయన పేర్కొన్నారు. రాజకీయ పార్టీల నాయకులు నిబంధనలను పాటించాలని ఎంపీడీవో ఆంజనేయ రెడ్డి కోరారు.

# రామ రామ ఉయ్యాలో రాజలక్ష్మి బతుకమ్మ ఉయ్యాలో..!

## ఖనిలో ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు





**అక్షరవేదం/గోదావరిఖని: సెప్టెంబర్ 30**
రామగుండం కార్పొరేషన్ పరిధిలో అత్యంత వైభవంగా సద్దుల బతుకమ్మ వేడుకలు జరిగాయి. సింగరేణి ఆధ్వర్యంలో నిర్వహించిన బతుకమ్మ వేడుకలలో ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్, మనాలి రాజ్ ఠాకూర్, జిఎం లలిత్ కుమార్ అనిత లలిత్ కుమార్ పాల్గొని ఉత్తమ బతుకమ్మలకు బహుమతులు అందజేశారు. తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు పెట్టింది పేరు రాజలక్ష్మి కాలనీలో మహిళలు అంగరంగ వైభవంగా సద్దుల బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. రాజలక్ష్మి కాలనీ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో సోమవారం సద్దుల బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు బంతి, చామంతి, కలువ తంగేడు పూలతో అత్యంత భక్తి శ్రద్ధలతో బతుకమ్మలను అలంకరించారు. సాంప్రదాయ బతుకమ్మ పాటలతో మహిళలు బతుకమ్మ గేయాలు ఆలపించగా యువతుల జానపద నృత్యాలు, కోలాటాలు ఆటపాటలు అలరించాయి.

# బతుకమ్మ విజేతలతో పాటు ప్రోత్సాహక బహుమతుల ప్రధానం



**అక్షర వేదం ప్రతినిధి:కమాన్ పూర్ సెప్టెంబర్ 30 :**
సద్దుల బతుకమ్మ సందర్భంగా కమాన్ పూర్ మండల కేంద్రం లోని విద్యుత్ సబ్ స్టేషన్ ఏరియాలో సోమవారం నిర్వహించిన సద్దుల బతుకమ్మ వేడుకల్లో తీరు ఒక్కపూలతో అందంగా పేర్చిన బతుకమ్మలకు బహుమతులను ప్రధానం చేశారు. ఇందులో భాగంగా బొడ్డుపల్లి లక్ష్మి రాయమల్లు బతుకమ్మ మొదటి బహుమతి సాధించగా.. నామని వేణు వాణి బతుకమ్మ రెండో బహుమతి, బండారి నాగమ్మ రాజయ్య బతుకమ్మ మూడో బహుమతి అందుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కమాన్ పూర్ ఎస్సై కొట్టే ప్రసాద్, డాక్టర్ విజయ్ కుమార్ సతీమణి విజయ, ఆపిల్ కిడ్స్ కరస్పాండెంట్ వెంకట్ రెడ్డి లు హాజరై విజేతలకు బహుమతులను అందజేశారు. మొదటి బహుమతి ని వేణు క్లాత్ షోరూం వారు స్పాన్సర్ చేయగా, రెండవ బహుమతి వినూత్న క్లాత్ షోరూం వారు, మూడో బహుమతి బొమ్మిడి ఫ్యాషన్స్ వారు స్పాన్సర్ చేశారు. అలాగే బతుకమ్మలు పేర్చిన ఆడపడుచులందరికీ ప్రోత్సాహక బహుమతులను శ్రీ రాజరాజేశ్వర కంగన్ హాల్ అండ్ జనరల్ స్టోర్ గుల్లం జ్యోతి సతీష్ అందజేశారు. ఈ కార్యక్రమంలో వాడ పెద్ద మనుషులు పిన్ రెడ్డి కిషన్ రెడ్డి, చిర్ర సత్యం గన్నవరం రవి బొడ్డుపల్లి సాగర్ కోలేటి శ్రీనివాస్, కాసరవి, చొక్కా శ్రీనివాస్, బొడ్డుపల్లి కనకయ్య, బండారి బుచ్చిబాబు, బొమ్మిడి సతీష్ ,జమల్ పూరి శ్యామలాల్, నామని వేణు, బొమ్మిడి బాపు, నస్పూరి బాలు, తదితరులు పాల్గొన్నారు.

# పది తులాల అమ్మవారి వెండి ప్రతిమ అందజేత..





**అక్షర వేదం ప్రతినిధి:కమాన్ పూర్ సెప్టెంబర్ 30:**
ఛత్రపతి శివాజీ యువసేన ఆధ్వర్యంలో కమాన్ పూర్ మండల కేంద్రంలో స్థానిక బస్టాండ్ ఆవరణ వద్ద కొలువైన అమ్మవారు. దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలలో భక్తుల కోరికలు తీర్చే తల్లిగా, వరములిచ్చే అమ్మగా, కల్పవల్లిగా ప్రాచుర్యం పొందిన మన దుర్గామాత ఖ్యాతి, పక్క మండలం రామగిరి భక్తుల నమ్మకం తో, లక్కారం గ్రామ నివాసి అయిన దొరి శృతి-కుమార్ గౌడ్ లు 10 తులలా దుర్గాదేవి వెండి ప్రతిమను అందించారు. ఆ యొక్క అమ్మవారి ప్రతిమకు పురోహితులు గడియారం వేణు మాధవ్ అభిషేకం చేసి , ప్రత్యేక పూజ లు నిర్వహించారు. ఈ యొక్క పూజా కార్యక్రమంలో చత్రపతి శివాజీ యువసేన నాయకులు, భవాని దీక్షాపరులు, మహిళలు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

# అహ్మద్ గూడ 'టూ' బి.హెచ్.కే బ్లాక్-24' ఫ్లాట్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ బతుకమ్మ సంబరాలు

**హైదరాబాద్, సెప్టెంబర్ 30 (అక్షర వేదం) :**
అహ్మద్ గూడ 'టూ' బి.హెచ్.కే బ్లాక్-24' ఫ్లాట్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా అసోసియేషన్ సెక్రెటరీ గుంటి సునంద, ప్రెసిడెంట్ కమల మాట్లాడుతూ బతుకమ్మ పండుగను గిన్నిస్ బుక్ రికార్డులో చేరినందుకు సంతోషం తెలియజేశారు. తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీక ఐన బతుకమ్మ కళా ప్రాంగణం బతుకమ్మ శోభతో కళకళలాడింది. మహిళలు ఉత్సాహంగా పాల్గొని బతుకమ్మ వేడుకలను కనుల పండుగగా జరుపుకున్నారు. రంగు రంగుల పూల బతుకమ్మలు, వాటి చుట్టూ తిరుగుతూ ఆడిన కోలాటాలు, బతుకమ్మ పాటలతో పండుగ వాతావరణాన్ని నింపాయి. రంగుల హరివిల్లులా



బతుకమ్మలు మహిళలు తమ ఇండ్ల నుండి పూలతో అందంగా అలంకరించిన బతుకమ్మలను తీసుకువచ్చారు. మహిళలు పాటలు పాడుతూ, కోలాటాలు ఆడుతూ వేదిక చుట్టూ తిరిగిన దృశ్యం ఆహూతులను ఆకట్టుకుంది. ఈ వేడుకలు ముగిసే సమయంలో, అత్యుత్తమంగా అలంకరించిన బతుకమ్మలకు బహుమతులు అందజేశారు. ఈ బతుకమ్మ సంబరాలు ఒక మధుర జ్ఞాపకంగా నిలిచిపోతాయని సంతోషం వ్యక్తం చేశారు. కేవలం తెలంగాణ రాష్ట్రంలోనే జరుపుకునే బతుకమ్మ పండుగను ప్రతి సంవత్సరం నిర్వహించడం ద్వారా ఐక్యత, తెలంగాణ వారసత్వానికి సంబంధించిన అవగాహన ఏర్పడుతుందన్నారు. ఈ వేడుక కేవలం పండుగ జరుపుకోవడమే కాకుండా మన సంస్కృతి, సాంప్రదాయాలను భావితరాలకు పరిచయం చేసే ప్రయత్నమన్నారు. ఈ వేడుకల్లో అసోసియేషన్ ప్రెసిడెంట్ కమల, వైస్ ప్రెసిడెంట జ్యోతి, అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రమంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబును మర్యాదపూర్వకంగా కలిసిన మాడెం ప్రసాద్



**అక్షర వేదం/మహాముత్తారం,సెప్టెంబర్ 30 :**
మహాముత్తారం మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు మాడెం ప్రసాద్ రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబును మర్యాదపూర్వకంగా కలిశాడు. మహాముత్తారం గ్రామపంచాయతీ ఎస్సీ రిజర్వుడు కావడం వల్ల సర్పంచ్ గా తనకు అవకాశం కల్పించాలని కోరానని అందుకు మంత్రి సానుకూలంగా స్పందించినట్లు తెలియజేశాడు.

# మహాదేవపూర్ మండలంలో ఘనంగా సద్దుల బతుకమ్మ




**అక్షర వేదం/ మహాదేవపూర్ సెప్టెంబర్30 :**
మహదేవపూర్ మండలం లో సద్దుల బతుకమ్మ సంబరాలు అంబరాన్నంటాయి మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల పరిధిలోని కొమురం భీమ్ కాలనీ అన్నారం, పలుగుల, కుంట్లం, కాళేశ్వరం గ్రామాల ఆడపడుచులంతా ఘనంగా సద్దుల బతుకమ్మ ఆటను నిర్వహించారు. పువ్వులను పూజించి ప్రకృతిని ఆరాధిస్తూ తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను ప్రపంచానికి చాటి చెప్పారు. రాష్ట్రంలో సంవత్సరానికి ఒకరోజు మన ఆడపడుచులు జరుపుకునే అతిపెద్ద పండుగ బతుకమ్మ, దసరా. తీరొక్క పువ్వులను పేర్చి అందమైన బతుకమ్మను తయారుచేసి తమకు తామే మురిసిపోయే ఆనందం ఆడబిడ్డల సొంతం. ఇది ప్రకృతి పులకరించే మహా పండుగ మన బతుకమ్మ.

# రత్నాపూర్ లో బోనాల జాతర




**అక్షర వేదం సెప్టెంబర్ 30 రామగిరి**
రామగిరి మండలం రత్నాపూర్ గ్రామంలో మంగళవారం రాత్రి జాతర జరిగింది. నవరాత్రి ఉత్సవాల సందర్భంగా దుర్గాదేవి నిర్వాహకులు బోనాల పండుగను నిర్వహించారు. రత్నాపూర్ ప్రభుత్వ పాఠశాల నుండి బొడ్రాయి వరకు మహిళలు బోనాలు నెత్తిమీద పెట్టుకుని డప్పులతో ఊరేగింపుగా వెళ్లారు. ఢిల్లీ లో నివాసం ఉండే గ్రామానికి చెందిన ప్రముఖ ఇంజనీయర్ సుంకరి సత్యనారాయణ దుర్గాదేవి నిర్వాహకులకు తనవంతుగా రూ.10 వేల విరాళం అందించారు. పోతురాజు, తదితర వేషధారణలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పల్లె ప్రతిమపివీరావు, మాజీ ఎంపిటిసి దర్మూల రాజసంపత్, ప్రముఖ ఇంజనీయర్ సుంకరి సత్యనారాయణ, స్థానిక నాయకులు ఉడుత శంకర్,కొప్పుల రవీందర్ రావు, బర్ల శ్రీకాంత్, జక్కుల చందన్ కుమార్, పబ్బ వెంకటేష్, జక్కుల మహేష్, నగునూరి సతీష్, ముక్కెర మోహన్, కెక్కర్లమోహన్, బైన సంపత్, సందవేన కుమార్, ధర్మూల వర్షిత్, ముక్కెర వినయ్, కెక్కర్ల అరవింద్, చెలుకల ఆదిత్య, బైన ఓదెలు, కెక్కర్ల అశోక్, సింగరవేన రవి, దాసరి మల్లి, బండి సాయి, కెక్కర్ల రమేష్, కండె రాజేందర్, ముడుసు వంశీ, కేశవేన మల్లేష్, లక్కీ తిరుపతి, గసిరెడ్డి నాగరాజు,ముక్కెర అక్షయ్, దాసరి మాణిక్ సాయి, తదితరులు పాల్గొన్నారు.

# ఎంబీబీఎస్ సీటు సాధించిన రైతుబిడ్డ



**అక్షర వేదం మల్దకల్ ప్రతినిధి సెప్టెంబర్ 30**
ఇటీవల జరిగిన నీట్ పరీక్షలలో రెండవ దఫాలో వచ్చిన ఫలితాలలో సంగారెడ్డి ఎమ్మెన్నార్ మెడికల్ కాలేజీలో మల్దకల్ మండలం శేషంపల్లి గ్రామానికి చెందిన రైతు బిడ్డ శ్రీలత ఎంబీబీఎస్ సీటు సాధించింది. శేషంపల్లి గ్రామానికి చెందిన ఈదుల భాయి ధర్మన్న భారతి దంపతుల కుమార్తె అయిన శ్రీలత ఎంబీబీఎస్ సీటు సాధించడం పట్ల ఆమె చిన్నాయన పవన్ కుమార్, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

# గోదావరి వరద ముంపునకు గురైన పత్తి చేనులకు నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలి.



**అక్షర వేదం/ మహదేవపూర్,సెప్టెంబర్ 30 :**
మహాదేవపూర్ మండలం చంద్రుపల్లి గ్రామంలో గోదావరి ఉధృతంగా ప్రవహించడం వలన ముంపు గ్రామాల పంట పొలాలకు నష్టం వాటిల్లిందని రైతులు వాపోతున్నారు. చంద్రుపల్లి గ్రామానికి చెందిన గోమాస లచ్చయ్య అనే రైతు దాదాపు 5 ఎకరాల వ్యవసాయం చేస్తున్నాడు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు గోదావరినది ఉధృతంగా ప్రవహించడం ద్వారా తన 5 ఎకరాల పత్తి చేను మొత్తం మునిగి నష్టం వాటిలినట్టు ఆవేదన వ్యక్తం చేశాడు. ప్రభుత్వం తనను ఆదుకోవాలని వేడుకుంటున్నాడు.

# ఎక్సైజ్ కార్యాలయ నిర్మాణానికి నిధులు మంజూరైన భవనానికి మోక్షం రావట్లేదు



**అక్షర వేదం/మంథని,సెప్టెంబర్ 30:**
మంథని పట్టణంలో ప్రొహిబిషన్ ఎక్సైజ్ కార్యాలయ నిర్మాణానికి 2021లో నిధులు మంజూరైన ఇప్పటికీ నిర్మాణ పనులు ప్రారంభించలేదు. మంథని మండలం సూరయ్య పల్లి గ్రామ శివారులో సర్వే నంబర్ 368లో 9 గుంటలు ఎక్సైజ్ కార్యాలయ నిర్మాణానికి అప్పటి ప్రభుత్వం కేటాయించింది.ప్రస్తుతం ఎక్సైజ్ కార్యాలయం మంథని పట్టణానికి దూరంగా మల్లెపల్లి శివారులోని ఒక ప్రైవేటు భవనంలో కొనసాగుతోంది. ఇదే అదనుగా కొందరు వ్యక్తులు భూమిని కబ్జా చేసే ప్రయత్నం చేస్తున్నారని ప్రజల అభిప్రాయం. ఇప్పటికైనా ఎక్సైజ్ అధికారులు స్పందించి ఎక్సైజ్ భవన నిర్మాణానికి నిధులు వాడుకొని భవన నిర్మాణం చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు..

# స్థానిక ఎన్నికల కోడ్ పై అవగాహన సదస్సు

## - డి సి పి కరుణాకర్




స్థానిక సంస్థల ఎన్నికల కోడ్ పై అవగాహన కార్యక్రమంను పెద్దపల్లి డిసిపి కరుణాకర్ నిర్వహించారు. ఈ సందర్భంగా సింగరేణి క్లబ్ లో స్థానిక ఎన్నికల కోడ్ అమలు పై డి సి పి మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణలతో ప్రత్యక్షంగా గాని పరోక్షంగా గాని సంబంధం ఉన్న అన్ని రకాల పోస్టింగులపై పూర్తిగా నిషేధించబడినట్లు ఆయన తెలిపారు. ఈ క్రమంలోనే లౌడ్ స్పీకర్లు వాడడం, బహిరంగ సమావేశాలు నిర్వహించడం లాంటి పలు నిబంధనలను పాటించాలని. ఈ దశలోనే ఎన్నికల ప్రక్రియ పూర్తి అయ్యేవరకు ఎన్నికల కోడ్ అమలులో ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గోదావరిఖని ఏసీపి మడత రమేష్,మంథని సి ఐ రాజు గౌడ్, గోదావరిఖని టు టౌన్ సి ఐ నక్క ప్రసాద్ రావు,రామగిరి ఎస్.ఐ శ్రీనివాస్, కమాన్పూర్, మంథని,ముత్తారం ఎస్సై లు పాల్గొన్నారు.

# మీనాజీపేట విద్యార్థికి ఎంబిబిఎస్ సీటు




**అక్షర వేదం /మహాముత్తారం,సెప్టెంబర్ 30 :**
మహా ముత్తారం మండలం మీనాజీపేట గ్రామానికి చెందిన పోతిరెడ్డి మంజుల శ్రీనివాస్ రెడ్డి దంపతుల కుమారుడు కార్తీక్ రెడ్డి ములుగు గవర్నమెంట్ మెడికల్ కాలేజీలో ఎంబిబిఎస్ సీటు సాధించాడు. వాళ్ల కుటుంబ పరిస్థితులు అర్థం చేసుకొని క్రమశిక్షణతో మరియు పట్టుదలతో చదివి ఎంబీబీఎస్ సీటు సంపాదించాడు. అతను ఎంబిబిఎస్ సీటు సాధించడం పట్ల కుటుంబ సభ్యులతో పాటు ఉపాధ్యాయులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

# బిజినెస్

## గోల్డ్ @1.20 లక్షలు..
## రికార్డు స్థాయిలో పెరిగిన ధరలు



రూ.1.50 లక్షలు దాటిన కిలో వెండి

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 30: బంగారం ధరలు మరో ఉన్నత శిఖరాలకు చేరుకున్నాయి. ఆకాశమే హద్దుగా దూసుకుపోతున్న పుత్తడి ధర మంగళవారం మరో ఆల్‌టైం హైకీ చేరుకున్నది. డాలర్‌తో పోలిస్తే రూపాయి బలహీనపడటం, అమెరికా ఫెడరల్ రిజర్వు మరోసారి వడ్డీరేట్లను తగ్గించే అవకాశాలుండటంతో అతి విలువైన లోహాల ధరలు భారీగా పుంజుకుంటున్నాయి. ఇదే క్రమంలో ఢిల్లీ బులియన్ మార్కెట్లో 99.9 శాతం స్వచ్ఛత కలిగిన పదిగ్రాముల పుత్తడి ధర మరో రూ.500 ఎగబాకి రూ.1.20 లక్షలకు చేరుకున్నది.ఈ మైలురాయికి చేరుకోవడం ఇదే తొలిసారని ఆల్ ఇండియా సరఫా అసోసియేషన్ వెల్లడించింది. సోమవారం గోల్డ్ ధర రూ.1,500 ఎగబాకిన విషయం తెలిసిందే. అలాగే 99.5 శాతం స్వచ్ఛత కలిగిన గోల్డ్ ధర వరుసగా నాలుగోరోజు రూ.500 అందుకొని రూ.1,19,400 పలికింది. మరోవైపు, గోల్డ్ ఫ్యూచర్ మార్కెట్లో డిసెంబర్ నెల డెలివరీకిగాను స్వల్పంగా తగ్గి రూ.1,16,203గా నమోదైంది.

**వెండి కూడా అదే దారి**

బంగారంతోపాటు వెండి కూడా రికార్డుల మీద రికార్డులు బద్దలు కొడుతున్నాయి. రూ.1.50 లక్షలకు చేరుకున్న కిలో వెండి మరో అడుగుముందుకేసి రూ.1,50,500కి చేరుకున్నది. నిన్నటితో పోలిస్తే కిలో ధర రూ.500 అధికమైంది. సోమవారం ఒకేరోజు వెండి రూ.7 వేలు పె రిగిన విషయం తెలిసిందే. ఇతర కరెన్సీలతో పోలిస్తే రూపాయి బక్కచిక్కుతుండటంతో బంగారం ధర పుంజుకోవడానికి ప్రధాన కారణమని విశ్లేషకులు వెల్లడిస్తున్నారు. అంతర్జాతీయ మార్కెట్లో ఔన్స్ గోల్డ్ ధర స్వల్పంగా తగ్గి 3,813.14 డాలర్లకు తగ్గగా, అలాగే వెండి కూడా 1.51 శాతం దిగి 46.22 డాలర్లుగా నమోదైంది.

అంతర్జాతీయ దేశాల్లో నెలకొన్న అనిశ్చిత పరిస్థితుల కారణంగా మదుపరుల్లో సెంటిమెంట్ నిరాశపరిచింది. ప్రస్తుత సంవత్సరంలో పుత్తడి ధర రూ.41,050 లేదా 52 శాతం ఎగబాకింది. డిసెంబర్ 31, 2024న రూ.78,950 స్థాయిలో ఉన్న పదిగ్రాముల బంగారం ధర ప్రస్తుతం రూ.1.20 లక్షలకు చేరుకున్నది. అలాగే కిలో వెండి రూ.60,800 లేదా 67.78 శాతం ఎగబాకింది. గతేడాది చివరిరోజు రూ.89,700గా ఉన్న కిలో ధర ప్రస్తుతం రూ.1.50 లక్షలకు ఎగబాకింది. వెండిఅంతర్జాతీయ దేశాల్లో నెలకొన్న అనిశ్చిత పరిస్థితుల కారణంగా మదుపరుల్లో సెంటిమెంట్ నిరాశపరిచింది.

## వరుసగా ఎనిమిదో రోజు..
## నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు..



దేశీయ స్టాక్ మార్కెట్ల నష్టాల్లో కొనసాగుతున్నాయి. మంగళవారం వరుసగా ఎనిమిదో రోజు మార్కెట్లు పతనమయ్యాయి. సెన్సెక్స్ ఉదయం లాభాల్లో మొదలైనా.. చివరకు నష్టాలు తప్పలేదు. క్రితం సెషన్‌తో పోలిస్తే సెన్సెక్స్ 80,541.77 పాయింట్ల వద్ద లాభాల్లో మొదలైంది. ఆ తర్వాత కొద్దిసేపటికే మార్కెట్లు నష్టాల్లోకి జారుకున్నాయి. మధ్యాహ్నం వరకు మళ్లీ కోలుకున్నా కొద్దిసేపటికే మళ్లీ తగ్గాయి. ఇంట్రాడేలో 80,677.82 పాయింట్ల గరిష్టాన్ని తాకిన సెన్సెక్స్.. అత్యల్పంగా 80,201.15 పాయింట్లకు చేరింది.చివరకు 97.32 పాయింట్లు తగ్గి.. 80,267.62 వద్ద స్థిరపడింది. నిఫ్టీ సైతం 23.80 పాయింట్లు తగ్గి 24,611.10 వద్ద ముగిసింది. ట్రేడింగ్‌లో 1,970 షేర్లు లాభపడగా.. 1,939 షేర్లు నష్టపోయాయి. నిఫ్టీలో అత్యధికంగా లాభపడిన వాటిలో జేఎస్‌డబ్ల్యూ స్టీల్, అల్ట్రాటెక్ సిమెంట్, టాటా మోటార్స్, అదానీ పోర్ట్స్, హిందాల్కో, సిప్లా, బజాజ్ ఫైనాన్స్, భారత్ ఎలక్ట్రికల్, శ్రీరామ్ ఫైనాన్స్ లాభపడ్డాయి. ఇక ఇంటర్‌గ్లోబ్ ఏవీఐ, ఐటీసీ, భారతీ ఎయిర్‌టెల్, ట్రెంట్, టైటాన్ కంపెనీ, బజాజ్ ఫిన్‌సర్వ్, డాక్టర్ రెడ్డీస్ ల్యాబ్, బజాజ్ ఆటో, లార్సెన్ నష్టపోయాయి.

## చిన్న మొత్తాలపై వడ్డీ యథాతథం



న్యూఢిల్లీ, సెప్టెంబర్ 30

చిన్న మొత్తాలపై వడ్డీరేటును మరోసారి యథాతథంగా ఉంచుతూ కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నది. అక్టోబర్ 1 నుంచి మూడు నెలల పాటు ప్రస్తుతం ఉన్న వడ్డీరేట్లు కొనసాగనున్నాయని తెలిపింది. దీంతో చిన్న మొత్తాలపై వడ్డీరేట్లను ముట్టుకోకపోవడం ఇది ఏడోసారి కావడం విశేషం.ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మూడో త్రైమాసికం(అక్టోబర్ 1 నుంచి డిసెంబర్ 31 వరకు) చిన్న మొత్తాలపై వడ్డీరేట్లలో ఎలాంటి మార్పులు చేయడం లేదని ఆర్థిక మంత్రిత్వశాఖ తన నోటిఫికేషన్‌లో వెల్లడించింది. దీంతో సుకన్య సమృద్ధి పథకం కింద వడ్డీరేటు 8.2 శాతంగాను, అలాగే పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్(పీపీఎఫ్)పై 7.1 శాతం, పోస్టాఫీస్ పొదుపు డిపాజిట్ స్కీంపై 4 శాతం వడ్డీని ఆఫర్ చేస్తున్నది.

# స్పోర్ట్స్

## డీఎస్పీ ఆల్‌రౌండ్ షో..
## తొలిపోరులో శ్రీలంకకు షాకిచ్చిన టీమిండియా




సొంతగడ్డపై జరుగుతున్న వన్డే ప్రపంచ కప్‌లో భారత మహిళల జట్టు బోణీ కొట్టింది. దీప్తి శర్మ(53, 3-54) ఆల్‌రౌండ్ షోతో శ్రీలంకను దెబ్బకొట్టగా 59 పరుగుల తేడాతో టీమిండియా జయభేరి మోగించింది. అమన్‌జోత్ కౌర్ (57), దీప్తిలు అర్థ శతకాలతో భారీ స్కోర్ అందించగా.. బంతితో స్పిన్నర్లు లంకను పడగొట్టారు. స్నేహ్ రానా(2-32), తెలుగమ్మాయి శ్రీ చరణి(2-37)లు తిప్పేయగా లంక 211కే ఆలౌటయ్యింది. దాంతో.. తొలి ప్రపంచ కప్ వేటలో ఉన్న హర్మన్‌ప్రీత్ కౌర్ సేన తొలి అడుగు ఘనంగా వేసింది.పదమూడో సీజన్ వన్డే వరల్డ్ కప్ పోటీలకు ఆతిథ్యమిస్తున్న భారత్ కో హస్ట్ శ్రీలంకను చిత్తు చేసింది. వన్డేల్లో తమ ఆధిపత్యాన్ని చెలాయిస్తూ విజయం సాధించింది. డక్ వర్త్ లూయిస్ ప్రకారం జరిగిన 48 ఓవర్ల మ్యాచ్‌లో తొలుత అర్ధ శతకంతో జట్టును ఆదుకున్న దీప్తి శర్మ(53) బంతితో వికెట్ల వేటతో శ్రీలంకను కష్టాల్లోకి నెట్టింది. ఓపెనర్ చమరి ఆటపట్టు(43)ను ఔట్ చేసిన దీప్తి.. ఆతర్వాతి ఓవర్లలో డేంజరసర్ కవిష దిల్హారి(15), అనుష్క సంజీవని(6)లను పెవిలియన్ పంపింది. దీప్తి సంధించిన ఫుల్ డెలివరీని సంజీవని మిడాన్‌లో ఆడబోయి హర్మన్‌ప్రీత్ కౌర్‌కు దొరికిపోయింది. దాంతో.. 140 వద్ద లంక ఆరో వికెట్ కోల్పోయింది. ప్రధాన బ్యాటర్లు అందరూ పెవిలియన్ చేరడంతో మ్యాచ్ టీమిండియా వైపు తిరిగింది. సుగంధిని కుమారి(10), నిలాక్షి డిసిల్వా(35) కాసేపు ప్రతిఘటించారు. పెద్ద షాట్లు ఆడుతున్న డిసిల్వాను 35వ ఓవర్లో స్నేహ్ రానా బౌల్డ్ చేయడంతో లంక ఓటమి ఖరారైంది. కాసేపటికే సంజీవని సైతం రానా ఓవర్లో బౌల్డ్ అయింది. చివరి బ్యాటర్ ఇనొకా రణవీరను ప్రతీకా ఎల్బీగా ఔట్ చేయగా శ్రీలంక 211 పరుగులకే ఆలౌటయ్యింది.

**సెంచరీ స్టాండ్**

వరల్డ్ కప్‌లో ఫేవరెట్‌గా బరిలోకి దిగిన వరల్డ్ కప్ ఆరంభ పోరులో భారత జట్టుకు శుభారంభం దక్కలేదు. టాపార్డర్, మిడిలార్డర్ బ్యాటర్లు తడబడ్డారు. అయినా సరే టీమిండియా ప్రత్యర్థికి భారీ లక్ష్యాన్ని నిర్దేశించిందంటే అందుకు కారణం అమన్‌జోత్ కౌర్ (57), దీప్తి శర్మ(53)లు.శ్రీలంక స్పిన్నర్ ఇనొకా రణవీర (4-46) విజృంభణతో 124కే ఆరు వికెట్లు పడిన దశలో ఈ ఇద్దరూ క్రీజులో పాతుకుపోయారు. ఆలౌట్ అంచున నిలిచిన టీమిండియా ఇన్నింగ్స్‌కు ఇరుసులా నిలిచారిద్దరూ. ఏడో వికెట్‌కు సెంచరీ భాగస్వామ్యం నెలకొల్పి ఆదుకున్నారు. ఆఖరి బంతికి దీప్తి ఔట్ కాగా భారత్ 47 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 269 పరుగులు చేసింది.


## రెండు రోజుల్లో టీ20 సిరీస్.. బంగ్లా క్రికెటర్‌కు వీసా కష్టాలు..!



ఆసియా కప్‌లో ఫైనల్ అవకాశాన్ని చేజార్చుకున్న బంగ్లాదేశ్ యూఏఈ వేదికగా అఫ్గనిస్థాన్‌తో టీ20 సిరీస్‌కు సిద్ధమైంది. అయితే.. స్క్వాడ్‌లో చోటు దక్కించుకున్న సీనియర్ బ్యాటర్ సౌమ్యా సర్కార్ కు సిరీస్‌కు ముందే కష్టాలు మొదలయ్యాయి. పొట్టి సిరీస్‌లో ఓపెనర్‌గా చెలరేగాలని భావిస్తున్న సర్కార్‌కు వీసా ఇంకా ఖరారు కాలేదు. దాంతో, అతడు సిరీస్‌కు దూరమయ్యే అవకాశాలున్నాయి.అక్టోబర్ 2న టీ20 ప్రారంభం కానుంది. దాంతో, ఆలోపు సర్కార్ వీసాకోసం యూఏఈతో బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు సంప్రదింపులు జరుపుతోంది. ఇప్పటివరకూ సౌమ్యా సర్కార్‌కు యూఏఈ వీసా మంజూరు కాలేదు. మేము ఎదురుచూస్తున్నాం. వీసా రాగానే అతడు సాధ్యమైనంత తొందరగా యూఏఈకి బయల్దేరుతాడు అని క్రిక్‌బజ్‌తో బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు అధికారి ఒకరు వెల్లడించాడు.ఇటీవలే ఎన్‌సీఎల్ టోర్నీలో వరుసగా రెండు మ్యాచుల్లో 63, 45 రన్స్‌తో రాణించాడు సౌమ్యా సర్కార్. దాంతో.. రెగ్యులర్ కెప్టెన్ లిటన్ దాస్ గాయం నుంచి కోలుకోకపోవడంతో అనుభవజ్ఞుడైన సౌమ్యా సర్కార్‌ను తీసుకున్నారు సెలెక్టర్లు. కానీ, స్క్వాడ్‌లోని అందరికీ వీసా మంజూరైంది. కానీ, అతడికి వీసా కొంచెం ఆలస్యం అయ్యేలా ఉంది. అదే జరిగితే.. అక్టోబర్ 2 షార్జా వేదికగా బంగ్లా, కాబూలీ టీమ్ మధ్య జరుగనున్న తొలి మ్యాచ్‌కు సర్కార్ దూరమవ్వడం ఖాయం. అక్టోబర్ 3న రెండో టీ20, అక్టోబర్ 5వ తేదీన మూడో 20 లో ఇరుజట్లు తలపడనున్నాయి.

**బంగ్లాదేశ్ స్క్వాడ్ :** జకీర్ అలీ(కెప్టెన్), తంజిద్ హసన్, పర్వేజ్ హెుసేన్, సైఫ్ హసన్, తౌహిద్ హ్రిదయ్, షమిమ్ హెుసేన్, సౌమ్యా సర్కార్, నురుల్ హసన్, రిషద్ హెుసేన్, మెహిదీ హసన్, నసుమ్ అహ్మాద్, తస్కిన్ అహ్మద్, తంజిమ్ హసన్, ముస్తాఫిజుర్, షోరిఫుల్ ఇస్లాం, మొహమ్మద్ సైఫుద్దీన్.

## జపాన్ ఓపెన్ ఫైనల్లో విజయం..
### ఏడాదిలో ఎనిమిదో టైటిల్ కొల్లగొట్టిన అల్కరాజ్



వరల్డ్ నంబర్ 1 కార్లోస్ అల్కరాజ్ జోరు మీదున్నాడు. ఇటీవలే యూఎస్ ఓపెన్ ట్రోఫీ గెలుపొందిన ఈ స్పెయిన్ స్టార్.. జపాన్ ఓపెన్ లోనూ ట్రోఫీని ఎగరేసుకుపోయాడు. మంగళవారం జరిగిన ఫైనల్లో టేలర్ ఫ్రిట్జ్ ను ఓడించాడు. ఈ సీజన్‌లో 68వ విజయం నమోదు చేయడంతో పాటు ఎనిమిదో టైటిల్ సొంతం చేసుకోవడం గమనార్హం.పురుషుల టెన్నిస్‌లో అల్కారాజ్ దూకుడుకు ప్రత్యర్థులు తోకముడుస్తున్నారు. జనిక్ సిన్నర్‌కు చెక్ పెట్టిన అతడు ఈసారి అమెరికాకు చెందిన టేలర్ ఫ్రిట్జ్ టైటిల్ ఆశలపై నీళ్లు చల్లాడు. మంగళవారం జరిగిన ఫైనల్లో అల్కరాస్ ధాటికి స్విఫ్ట్ నిలువలేకపోయాడు. తొలి సెట్‌ను 6-4తో కైవసం చేసుకున్న అతడు రెండో సెట్‌లోనూ అదే దూకుడు కనబరిచాడు. ఇంకేముంది అమెరికా సంచనలంపై లావెర్ కప్ ఓటమికి ప్రతీకారం తీర్చుకుంటూ 6-4తో గెలుపొందాడు అల్కరాజ్. దాంతో, ఏటీపీ టూర్‌లో అతడు 24వ టైటిల్ సాధించాడు.'టోక్యోలో జపాన్ అభిమానుల సమక్షంలో ఫైనల్ ఆడడం చాలా ఒత్తిడిగా అనిపించింది. నా మోకాలి గాయం వేధించిన ఆ ఐదు నిమిషాలు తప్ప.. కోర్టులో ప్రతి సెకన్‌ను నేను ఎంతో ఎంజాయ్ చేశాను. ఫైనల్లో స్విఫ్ట్‌పై టాప్‌గేర్‌లో ఆడి గెలుపొందడం చాలా సంతోషంగా ఉంది. గాయంతో టోర్నీలో అడుగుపెట్టి.. ఫైనల్ చేరడమే కాకుండా ట్రోఫీని ముద్దాడడం చాలా గొప్పగా అనిపిస్తోంది' అని మ్యాచ్ అనంతరం అల్కరాజ్ తెలిపాడు.



### థామా సాంగ్..

## మరోసారి రెచ్చిపోయిన రష్మిక..

ఈ మధ్యకాలంలో రష్మిక మందన్నా అందాల ఆరబోతకు హద్దు ఉండడం లేదు. ఒకప్పుడు ఇంతలా ఆమె అందాలను ఆరబోయలేదు. ముఖ్యంగా యానిమల్, పుష్ప2 సినిమాల్లో అమ్మడి అందాల ఆరబోతకు సపరేట్ ఫ్యాన్ బేస్ ఉన్నారు. అందులో ఇంకా చెప్పాలంటే పుష్ప 2 లో వస్తున్నాయి పీలింగ్స్ సాంగ్ లో రష్మిక చేసిన అందాల ఆరబోత అయితే వేరే లెవెల్ అని చెప్పొచ్చు. ఎప్పుడు లేనిది రష్మిక ఈ రేంజ్ గా రెచ్చిపోయిందేంటి అని కూడా అప్పుడు నెటిజన్స్ మాట్లాడుకున్నారు.ఇక ఇప్పుడు మరోసారి రష్మిక రెచ్చిపోయింది. ఈసారి బాలీవుడ్ సినిమా థామా కోసం. బాలీవుడ్ హీరో ఆయుష్మాన్ ఖురానా, రష్మిక జంటగా ఆదిత్య సర్పోత్దార్ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం థామా. దినేష్ విజన్, అమర్ కౌశిక్ నిర్మిస్తున్న ఈ చిత్రంలో నవాజుద్దీన్ సిద్దిఖీ, పరేష్ రావల్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు ఇప్పటికే ఈ చిత్రం నుంచి రిలీజైన పోస్టర్స్, ట్రైలర్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి.డ్రాకులా కథల నేపథ్యంలో ఈ సినిమా హర్రర్ కామెడీగా తెరకెక్కిన థామా అక్టోబర్ 21 న రిలీజ్ కు సిద్ధమౌతోంది. ఇక రిలీజ్ డేట్ దగ్గరపడుతుండటంతో ప్రమోషన్స్ మొదలుపెట్టిన మేకర్స్ తాజాగా ఈ చిత్రం నుంచి ఒక రొమాంటిక్ సాంగ్ ను రిలీజ్ చేశారు. తుమ్ మేరే నా హుయే అంటూ సాగిన ఈ సాంగ్ ఆద్యంతం ఆకట్టుకుంటుంది. రష్మిక డిజైనర్ డ్రెస్ లో అదిరిపోయింది. ఎద అందాలను ఒకపక్క థైస్ అందాలను మరోపక్క ఎరగా వేస్తూ స్టెప్స్ తో అదరగొట్టేసింది. ఇక ఆయుష్మాన్ తో అమ్మడి పెదవి ముద్దులు హైలైట్ గా నిలిచాయి. ప్రస్తుతం ఈ సాంగ్ నెట్టింట వైరల్ గా మారింది. పీలింగ్స్ సాంగ్ మించి ఉందిగా అంటూ నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. మరి ఈ సినిమాతో రష్మిక ఎలాంటి విజయాన్ని అందుకుంటుందో చూడాలి.



## ది రాజాసాబ్ పై పెరుగుతున్న అంచనాలు

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ నటించిన ది రాజాసాబ్ రోజురోజుకూ అంచనాలు పెంచేస్తోంది. ఈ సినిమా రిలీజ్ డేట్ ను ముందు డిసెంబర్ 5 అనుకున్నారు. కానీ ఆ డేట్ నుంచి వాయిదా వేశారు. జనవరి 9న రిలీజ్ చేస్తామని ఆ మధ్య ఓ ఈవెంట్ లో నిర్మాత విశ్వప్రసాద్ ప్రకటించారు. తాజాగా రిలీజ్ అయిన ట్రైలర్ లో కూడా ఇదే విషయాన్ని ప్రకటించారు. ట్రైలర్ లో రెండు పాత్రలు కనిపించాయి. యంగ్ ఏజ్ ప్రభాస్ లుక్ అదిరిపోయింది. కాగా ఓల్డేజ్ పాత్ర వైబ్ మామూలుగా లేదు. నేను రాక్షసున్ని అంటూ చివర్లో చెప్పిన డైలాగ్ ఆ పాత్రను ఎలివేట్ చేస్తోంది. టీజర్ వచ్చినప్పుడు ఓల్డేజ్ పాత్ర గురించి ఏం చూపించలేదు. కేవలం సంజయ్ దత్ పాత్రను విలన్ గా చూపించే ప్రయత్నం చేశారు. అయితే ట్రైలర్ లో ప్రభాస్ ఓల్డేజ్ పాత్రను హైలెట్ చేశారు. దీంతో అసలు సంజయ్ దత్ కాకుండా ప్రభాస్ ఓల్డేజ్ పాత్రనే పవర్ ఫుల్ విలన్ గా కనిపించబోతున్నట్టు తెలుస్తోంది. వాస్తవానికి సంజయ్ దత్ పాత్ర కంటే ప్రభాస్ ఓల్డేజ్ పాత్రలోనే చాలా ట్విస్ట్ ఉంటుందని తెలుస్తోంది. ముందు నెగెటివ్ రోల్ లో కనిపించిన తర్వాత.. మంచోడిగా మారిపోయి సంజయ్ దత్ పాత్రను ఎలా అంతం చేస్తాడనేది ఇందులో చూపించబోతున్నట్టు సమాచారం. మరి సినిమా రిలీజ్ అయ్యాక దానిపై క్లారిటీ వస్తుంది.

## మహాకాళిలో శుక్రాచార్యగా అక్షయ్ కుమార్



దర్శకుడు ప్రశాంత్‌వర్మ సినిమాటిక్ యూనివర్స్ నుంచి వచ్చిన తొలి సినిమా 'హనుమాన్'. గతేడాది సంక్రాంతికి విడుదలైన ఈ చిత్రం పాన్‌ఇండియా స్థాయిలో సత్తా చాటిన సంగతి తెలిసిందే. దీంతో ప్రశాంత్ తన సినిమాటిక్ యూనివర్స్ నుంచి వరుస ప్రాజెక్ట్‌లు విడుదల చేయనున్నారు. ఇందులోభాగంగా రానున్న మూడో సినిమా 'మహాకాళి'. ఫీమేల్ సూపర్ హీరో చిత్రంగా ముస్తాబు కానుంది. దీనికి ప్రశాంత్ వర్మ కథ అందిస్తుండగా.. పూజ అపర్ణ కొల్లూరు దర్శకత్వం వహించనున్నారు. తాజాగా దీనికి సంబంధించిన అప్‌డేట్‌ను దర్శకుడు పంచుకున్నారు. ఇందులో బాలీవుడ్ నటుడు అక్షయ్ ఖన్నా శుక్రాచార్యుడిగా నటించనున్నట్లు తెలిపారు. దేవతల నీడలో కాంతివంతమైన తిరుగుబాటు జ్వాలగా ఎదిగిన శుక్రాచార్యుడు.. అంటూ ఓ పోస్టర్‌ను పంచుకున్నారు. గతంలో ఈ 'మహాకాళి' గురించి ప్రశాంత్ వర్మ మాట్లాడుతూ.. 'మా యూనివర్స్‌కు కొత్త శక్తి జోడైంది. అత్యంత భయంకరమైన చెడుపై యుద్ధం చేయడానికి కాళికాదేవి స్వరూపం రానుంది. సూపర్ హీరోలు ఎలా ఉంటారో ఈ చిత్రంలో చూపించనున్నాం అని అన్నారు.ఇక ఈ యూనివర్స్‌లో భాగంగా ఇటీవల 'అధీర'ను ప్రకటించారు. ఎస్‌జే సూర్య, కల్యాణ్ దాసరి ప్రధాన పాత్రల్లో నటిస్తున్నట్లు తెలిపారు. ఈ సూపర్ హీరో ఫిల్మ్‌కు శరణ్ కొప్పిశెట్టి దర్శకత్వం వహించనున్నారు.



## సన్నీ సంస్కారీకి తులసికి కాంతారా పోటీ కాదు

### ఈ రెండి భిన్నమైన చిత్రాలు: జాన్వీ కపూర్

ఈ దసరాకు ప్రేక్షకులను అలరించేందుకు ఇండస్ట్రీ సిద్ధమైంది. అక్టోబర్ 2న రిషబ్ శెట్టి 'కాంతార చాప్టర్ 1' , 'సన్నీ సంస్కారి కీ తులసి కుమారి' రెండూ విడుదల కానున్నాయి. దీంతో బాక్సాఫీస్ వద్ద పోటీ నెలకొననుంది.'సన్నీ సంస్కారి కీ తులసి కుమారి'లో ప్రధానపాత్రలో నటించిన జాన్వీ కపూర్, టీమ్ సభ్యులు వివరణ ఇచ్చారు. ఈ పోటీ గురించి జాన్వీ మాట్లాడుతూ.. ఈ రెండు భిన్నమైన కథాంశాలతో తెరకెక్కాయి. ఈరెండింటి మధ్య పోటీని చూడడమంటే.. ఓపెన్‌హైమర్, బార్బీలను పోల్చడమే. 'కాంతార' భారీ బ్జడెట్‌లో రూపొందింది. మా చిత్రం ఫ్యామిలీ ఎంటర్‌టైనర్. ఇవి ఒకే తరహా చిత్రాలు కాదు.. వీటి మధ్య ఎలాంటి పోటీ ఉండదని అన్నారు. ఇక వరుణ్ ధావన్ కూడా ఈ విషయం గురించి ప్రస్తావించారు. ఇప్పటికే మా సినిమాను చాలాసార్లు వాయిదా వేశాం. టీమ్ అందరం దీని కోసం కష్టపడ్డాం. కనీసం కొన్ని వారాల పాటు ఇది ప్రేక్షకాదరణను సొంతం చేసుకుంటుందని మాకు నమ్మకం ఉంది. ఇప్పుడు కుదరకపోతే మేం దీన్ని దీపావళికి విడుదల చేయాలి. ఆ సమయంలోనూ పెద్ద సినిమాలు ఉంటాయి. అందుకే గాంధీ జయంతి, దసరా సందర్భంగా విడుదల చేస్తున్నాం. ఈ విడుదల తేదీ విషయంలో నటీనటుల ప్రమేయం ఏమీ ఉండదు. ఇది నిర్మాణ సంస్థ తీసుకున్న నిర్ణయం. గతంలో ఒకే తేదీకి రెండు సినిమాలు విడుదలైన సందర్భాలు ఎన్నో ఉన్నాయి. అలానే ఈ రెండూ కూడా ఆదరణ సొంతం చేసుకుంటాయని అన్నారు. జాన్వీ కపూర్, వరుణ్ ధావన్ ప్రధానపాత్రల్‌ల్లో నటించిన ఈ చిత్రానికి శశాంక్ ఖైతాన్ దర్శకత్వం వహించారు. ఓ యువ జోడీ ప్రేమ ప్రయాణం నేపథ్యంలో ఇది రూపొందింది.

## బెట్టింగ్ యాప్‌ల కేసు

### ఈడీ విచారణకు ఊర్వశి రౌతేలా హాజరు



సినీనటి ఊర్వశి రౌతేలా ఈడీ విచారణకు హాజరయ్యారు. నిషేధిత బెట్టింగ్ యాప్‌లకు ప్రచారం చేసిన వ్యవహారంలో విచారణకు హాజరుకావాలని ఈనెల 15న ఆమెకు ఈడీ సమన్లు జారీ చేసింది. ఈనేపథ్యంలో ఆమె మంగళవారం దిల్లీలోని దర్యాప్తు సంస్థ కార్యాలయానికి వెళ్లారు. బెట్టింగ్ యాప్‌లకు ప్రచారం, వాటితో ఆమెకు ఉన్న సంబంధం, తీసుకున్న పేమెంట్స్ తదితర అంశాల గురించి అధికారులు ఆమెను ప్రశ్నిస్తున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే ఈ ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్ కేసులో ఈడీ సినీ ప్రముఖులను, క్రికెటర్లను విచారించిన సంగతి తెలిసిందే. మంచు లక్ష్మి, సురేశ్ రైనా, రానా, సోనూసూద్ ఇటీవల ఈ కేసులో విచారణకు హాజరయ్యారు.